సూర్య
www.suryaa.com
రంగారెడ్డి-వికారాబాద్ మేడ్చల్
శనివారం 6 ఏప్రిల్ 2024
పేజీలు : 9

## మహనీయుల త్యాగాలు మరువలేనివి...

### మాజీ మంత్రి మహేశ్వరం నియోజకవర్గ శాసన సభ్యురాలు సబితా ఇంద్రారెడ్డి



బాలాపూర్ మేజర్ న్యూస్( ఏప్రిల్ 05): మహనీయుల త్యాగాలు మరు వలేనివని రాష్ట్ర మాజీ మంత్రి మహే శ్వరం నియోజకవర్గ శాసన సభ్య రాలు సబితా ఇంద్రారెడ్డి అన్నారు. మహేశ్వరం నియోజకవర్గం లోని మీర్పేట్ మున్సిపల్ కార్పొరేషన్ బాలా పూర్ చౌరస్తాలో శుక్రవారం బాబు జగ్జీవన్ రామ్ 116వ జయంతి సందర్భంగా మిగతా 2లో

# కాంగ్రెస్ పార్టీ మేనిఫెస్టో సభను విజయవంతం చేయండి

### తుక్కుగూడలో జరిగే జన జాతర ఏర్పాట్లను పరిశీలించిన ఏఐసిసి కార్యదర్శి దీపా మున్షి





మహేశ్వరం, మేజర్ న్యూస్ (ఏప్రిల్ 05):నేడు తుక్కుగూడలో జరిగే ఆల్ ఇండియా కాంగ్రెస్ కమిటీ మేనిఫెస్టో కాంగ్రెస్ జన జాతర సభ ఏర్పాట్లను ఏఐసిసి కార్యదర్శి దీపా మున్షి తుక్కుగూడ లోని సభా ప్రాంగణాన్ని పరిశీలించి ఏర్పాట్లపై తగు సూచనలను జిల్లా ఇన్చార్జి మంత్రి దుద్దిల్ల శ్రీధర్ బాబుకు, నియోజకవర్గ ఇన్చార్జి కిచ్చన్న గారి లక్ష్మారెడ్డికి వివరించారు. రవాణా, మంచినీరు, పార్కింగ్, భారీకేడ్లు తదితర అంశాలపై ఆయన తగు సూచనలు సలహాలను తెలిపారు. మిగతా 2లో



## వైభవంగా బాబు జగ్జీవన్ రామ్ జయంతి

- మండల అంబేద్కర్ సంఘం అద్వర్యంలో జరిగిన వేడుకలు - ముఖ్య అతిధులు రాపోలు రాములు, నల్ల బాబు, కౌకుట్ల చంద్రా రెడ్డిలు హాజరు



కీసర, మేజర్ న్యూస్:భారత తొలి ఉప ప్రధానిబాబుజీగా బాబు జగ్జీవన్ జయంతి వేడుకలు కీసర మండలంలో వైభవంగా జరిగాయి. జగ్జీవన్ రామ్ అంట రానివారి శ్రేయస్సు కోసం తన జీవితాన్ని అంకితం చేసిన దళిత చిహ్నమని వారు కొనియాడారు. 116వ జయంతిని కీసరమండల అంబేద్కర్ సంఘం అధ్య క్షుడు కొమ్ము సుదర్శన్, ప్రధాన కార్యదర్శి తుడుం శ్రీనివాస్, ఉపాధ్యక్షుడు బక్కని కుమార్ ఆధ్వర్యంలో116వ జయంతిని ఘనంగా నిర్వహించారు. మిగతా 2లో



# కొండా మాట తప్పడు.. మడుమ తిప్పడు

### ప్రజా ఆశీర్వాద సభలో ఎంపి అభ్యర్థి కొండా విశ్వేశ్వర్‌రెడ్డి





బంట్వారం, మేజర్‌న్యూస్ (ఎప్రిల్ 05): ప్రజలకు మాట ఇస్తే ఆ మాటను నిలుపుకునే ఏకైక నాయకుడు నరేంద్ర మోడీ మాత్రమేనని చేవెళ్ల లోక్ సభ బిజెపి అభ్యర్థి కొండా విశ్వేశ్వర్ రెడ్డి అన్నారు. బంట్వారం మండలంలో శుక్రవారం ప్రజా ఆశీర్వాద యాత్ర నిర్వహించారు. మండలంలోని బోపునరామ, తుర్మామిడి, రాంపల్లి, సల్బత్ పూర్ గ్రామాల్లో ప్రజలను ఉద్దేశించి ప్రసంగించారు. అయోధ్యలో రామ మందిరం కట్టిస్తానని మాట ఇచ్చిన నరేంద్ర మోడీ ప్రజలందరు సహకారంతో ఆ మాట నిలుపుకున్నారని కొండా విశ్వేశ్వర్ రెడ్డి దర్శనం చేశారు. రామమందిరాన్ని కట్టిన ఘనత నరేంద్ర మోడీకి మాత్రమే దక్కుతుందని ఆయన తెలిపారు. దేశము మొత్తం మరోసారి మోడీ పాలన కోసం ఎదురు చూస్తోందని కొండా విశ్వేశ్వర్ రెడ్డి స్పష్టం చేశారు. పేద ప్రజలను ఆదుకోవడంలో కాంగ్రెస్, బీఆర్ఎస్ పార్టీలు పూర్తిగా విఫలమయ్యాయని ఆరోపించారు. ఆ రెండు పార్టీలకు స్కాంలు చేయడం తప్ప ప్రజల కోసం స్కీములు అమలు చేయడం తెలియదని ఎద్దేవా చేశారు. మే 13న జరగనున్న లోక్ సభ ఎన్నికల్లో తాండూర్ నియోజకవర్గం నుంచి బిజెపికి అత్యధిక మెజార్టీ రావాలని కొండ విశ్వేశ్వర్ రెడ్డి పిలుపునిచ్చారు. ప్రజా ఆశీర్వాద యాత్రలో వికారాబాద్ జిల్లా అధ్యక్షురాలు మాధవి రెడ్డి, తాండూరు నియోజకవర్గం కన్వీనర్ శ్రీధర్ రెడ్డి, బిజెపి మండల అధ్యక్షులు మహేష్ యాదవ్, సీనియర్ నాయకులు విజయరాజు, బూత్ ఇన్చార్జీలు సురేష్, భాను, నరసింహులు, కొండ వీరారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ పార్టీ మేనిఫెస్టో సభను విజయవంతం చేయండి



**మొదటిపేజీ తరువాయి...** అనంతరం జరిగిన విలేకరుల సమావేశంలో ఆమె మాట్లాడుతూ.. తెలంగాణలో జరిగే ఏఐసీసీ కాంగ్రెస్ కమిటీ మేనిఫెస్టో జన జాతర సభతోని దేశ వ్యాప్తంగా జరిగే పార్లమెంట్ ఎన్నికలకు శంఖారావం తెలంగాణ నుండే పూరించడం జరుగుతుందని ఆయన వివరించారు. పార్లమెంటు ఎన్నికల తర్వాత మిగతా హామీలను నెరవేర్చడం జరుగుతుందని అన్నారు. మాజీ సీఎం కేసీఆర్ కు తెలంగాణలో ఉన్న రైతులు ఇప్పుడు గుర్తుకు రావడం సంతోషకరమని అన్నారు. ఆయన అధికారం కోల్పోగానే పిచ్చి మాటలు మాట్లాడుతున్నారని ఆయన ఎద్దేవా చేశారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన 100 రోజులలోనే 65 లక్షల ఖాతాలలో రైతు బంధు డబ్బులను జమ చేయడం జరిగిందని తెలిపారు. కేసీఆర్ చేసిన పాపాలు ఆయన పిల్లలకు తగిలి బిడ్డ జైలుకు పోవడం జరిగిందని అన్నారు. అయినా మీ కుటుంబం పట్ల మాకు సానుభూతి ఉందని అన్నారు. గతంలో మీరు చేసిన పాపాలు మాకు అంటగాడుతున్నారని ఆయన విమర్శించారు. గతంలో వానలు పడకనే నేడు నీటి ఎద్దడి సం తరించుకుందని అన్నారు. మీ ఖాతాలలో 1500 కోట్ల దోపిడీ జరిగిందని అన్నారు. రైతులు, విద్యార్థులకు మేలు జరిగేందుకే కాంగ్రెస్ ప్రభుత్వం కృషి చేస్తుందని అన్నారు. ఆర్టీసీ బస్సులలో మహిళలు ఉచితంగా ప్రయాణిస్తున్నారని అది జీర్ణించుకోలేకనే కేసీఆర్ కళ్ళు మండుతున్నాయని ధ్వజమెత్తారు. దేశంలో రద్దయిన వెయ్యి రూపాయల నోటు మాదిరిగా కేసీఆర్ బతుకు అయ్యిందని ఆయన విమర్శించారు. తెలంగాణ రాష్ట్రం ఏమైనా కేసీఆర్ కు జాగీరా అని ప్రశ్నించారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఎప్పుడు ప్రతిపక్షాల గొంతు నొక్కదని ఆమె తెలిపారు. తెలంగాణలో ప్రజా పాలన కొనసాగిస్తామని అన్నారు. గత టిఆర్ఎస్ ప్రభుత్వం లాగా కమిషన్ల దందాలు చేయమని తెలిపారు. పార్లమెంట్ ఎన్నికలలో లబ్ధి పొందేందుకే కెసిఆర్ నాటకాలు ఆడుతున్నారని అన్నారు. కేంద్రంలో వచ్చేది కాంగ్రెస్ ప్రభుత్వమేనని అన్నారు. గత ప్రభుత్వం లెక్క కాంగ్రెస్ ప్రభుత్వం పెద్దలు ఫామ్ హౌస్ లో సినిమా వాళ్ళ గెస్ట్ హౌస్ లో పడుకోవడం లేదని అన్నారు.తెలంగాణలో పెండింగ్ లో ఉన్న పనుల కోసమే ఢిల్లీకి వెళ్లి రావడం జరుగుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలోఉప ముఖ్యమంత్రి భటి విక్రమార్క ,జిల్లా ఇన్చార్జి మంత్రి దుద్దిల్ల శ్రీధర్ బాబు, మంత్రులు పొన్నం ప్రభాకర్, సీతక్క కొండ సురేఖ ,ప్రభుత్వ సలహాదారు వేం.నరేందర్ రెడ్డి,ఇబ్రహీంపట్నం ఎమ్మెల్యే మల్ రె డ్డి రంగారెడ్డి, మహేశ్వరం నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి కిచ్చన్న గారి లక్ష్మారెడ్డి, జిల్లా అధ్యక్షుడు చల్లా నరసింహారెడ్డి, నియోజకవర్గ నాయకులు ఏనుగు జంగారెడ్డి, దేప భాస్కర్ రెడ్డి, బడంగ్పేట్ మేయర్ చిగిరింత పారిజాత నర్సింహారెడ్డి, ఇంచార్జ్ ఎంపీపీ సునీత అంధ్యా నాయక్ తదితరులు పాల్గొన్నారు.

## పట్నంలో ఘనంగా బాబు జగ్జీవన్ రామ్ జయంతి వేడుకలు



ఇబ్రహీంపట్నం, మేజర్ న్యూస్ (ఏప్రిల్ 05): బడుగు బలహీన వర్గాల అభివృద్ధి కోసం డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్ అహర్నిశలు కృషిచేసిన మహనీయులని మున్సిపల్ చైర్మన్ కప్పరి స్రవంతి కొనియాడారు. శుక్రవారం రంగారెడ్డి జిల్లా ఇబ్రహీంపట్నం మున్సిపల్ కేంద్రంలో ఉన్న డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్ 116 జయంతి సందర్భంగా మున్సిపల్ చైర్మన్ కప్పరీ స్రవంతి ముఖ్య అతిథులుగా హాజరై డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్ విగ్రహానికి పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ గతంలో డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్ దేశ స్వాతంత్రం ఉద్యమంలో భాగస్వాములై పోరాడటమే కాక, దళితులపై జరుగుతున్న దాడులకు వ్యతిరేకంగా ఎన్నో ఉద్యమాలు చేసిన గొప్ప వ్యక్తి అని అన్నారు. ఆయన ఆశయాలను అనుగుణంగా తీసుకొని ప్రతి ఒక్కరూ ప్రజల చైతన్యం కోసం ఉద్యమించాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్లు బర్ల మంగ జగదీష్, ఆకుల మమత ఆనంద్, జెర్కొని బాలరాజ్, పంది శంకరయ్య, నీళ్ల భాను తదితరులు పాల్గొన్నారు.

## మున్సిపల్ కార్యాలయంలో ఘనంగా బాబు జగ్జీవన్ రామ్ జయంతి వేడుకలు



తుర్కయంజాలు, (మేజర్ న్యూస్ 5): అణగారిన వర్గాల హక్కుల కోసం పోరాడిన గొప్ప యోధుడు జగ్జీవన్ రామ్ అని మున్సిపల్ కమీషనర్ బి.సత్యనారాయణ రెడ్డి పేర్కొన్నారు.శుక్రవారం తుర్కయంజాల్ మున్సిపాలిటీ కార్యాలయంలో, సిబ్బందితో కలిసి జగ్జీవన్ రామ్ జయంతిని ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా కమీషనర్ సత్యనారాయణ రెడ్డి మాట్లాడుతూ ఒకవైపు దేశ స్వాతంత్ర కోసం పోరాడుతూనే,మరోవైపు సామాజిక సమానత్వం కోసం, అణగారిన వర్గాల హక్కుల కోసం అలుపెరుగని సమరం సాగించిన రాజకీయ సామాజిక విప్లవయోధుడని, ప్రజాసేవకే తన జీవితమును అంకితం చేసిన గొప్ప వ్యక్తి బాబు జగ్జీవన్ రామ్ అని కొనియాడారు. వ్యవసాయ, రక్షణ, ఆరోగ్య, రైతు శాఖల మంత్రిగా ఉప ప్రధానిగా దేశానికి సేవలు అందించారని దేశం కరువు సమయంలో ఉన్నప్పుడు దాని ఎదుర్కొని ప్రజలకు ఆహార స్వయం ప్రతిపత్తి సాధించే విధంగా కృషి చేశారన్నారు . ఈ కార్యక్రమంలో మేనేజర్ శ్రీధర్ రెడ్డి, శానిటేషన్ ఇన్స్పెక్టర్ ప్రవీణ్ కుమార్ , ఇ.ఇ. హరీష్, దయానంద్ తదితరులు పాల్గొన్నారు.

# మానవసేవే మాధవసేవ....

**★దాహార్తుల దాహం తీర్చే అయ్యప్ప బైక్ మాస్టర్ తూళ్ళ హరిబాబు గౌడ్**




బాలాపూర్ మేజర్ న్యూస్ ( ఏప్రిల్ 05): ప్రతి ఏడాది వేసవికాలంలో దాహార్తితో ఉన్నవారి దాహం తీర్చే అయ్యప్ప బైక్ మాస్టర్ తూళ్ళ హరిబాబు గౌడ్. మహేశ్వరం నియోజకవర్గంలోనీ మీర్పేట్ మున్సిపల్ కార్పొరేషన్ బాలాపూర్ చౌరస్తా సమీప పరిధిలోనున్న అయ్యప్ప బైక్ షాప్ ముందు డాక్టర్ బాబు జగ్జీవన్ రావు మహనీయుల జయంతి పురస్కరించుకొని కూల్ క్యాన్లతో ఏర్పాటు చేసిన చలివేంద్రం అనేక మంది ప్రశంసలు అందుకుంటుంది. మండుతున్న ఎండల్లో రహదారి వెంట వెళుతున్న ప్రజలకు చల్లని మంచినీరు అందిస్తున్న తూళ్ళ హరిబాబు గౌడ్ ను ప్రతి ఒక్కరు ప్రశంసిస్తున్నారు. గత కొన్ని సంవత్సరాలుగా తన షాపు ముందు వేసవిలో కూల్ క్యాన్లతో చలివేంద్రాన్ని ఏర్పాటు చేస్తూ ప్రజల దాహార్తీనీ తీరుస్తున్నారు. ఈ కార్యక్రమంలో బైక్ మెకానిక్ షాపులో పనిచేస్తున్న మెకానికులు శశి తదితరులు పాల్గొన్నారు.

## వెల్ జాల్ గ్రామంలోముస్లిం సోదరులకు ఇఫ్తార్ విందు



తలకొండపల్లి, మేజర్న్యూస్ (ఏప్రిల్ 05) : మండల పరిదిలని వెల్జాల్ గ్రామంలో పవిత్ర రంజాన్ సందర్భంగా ముస్లిం సోదరులకు బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకుడు సివిల్ శ్రీనివాస్ యాదవ్ ఇఫ్తార్ విందు ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా శ్రీనివాస్ యాదవ్ మాట్లాడుతూ పవిత్ర రంజాన్ మాసం సందర్భంగా పాటించే ఉపవాస దీక్షలు, దైవ ప్రార్థనలతో అల్లా అనుగ్రహంతో ప్రజలంతా సంతోషంగా ఉండాలని ఆయన మనసారా కోరుకున్నారు. రంజాన్ పండుగ అందరికి సంతోషాన్ని అందించాలని కాంక్షిస్తూ రంజాన్ మాసం సందర్భంగా ముస్లిం సోదరులందరికీ రంజాన్ శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో రంగారెడ్డి జిల్లా పరిషత్ కోఆప్షన్ సభ్యుడు మూజీబూర్ రెహమాన్, పిఏసిఎస్ వైస్ చైర్మన్ కూన రవి, శ్రీరామ్, పొద్దుటూరి రాజు, ఇమాం, ఇంతియాజ్, రషీద్, నయ్యుమ్, షఫీ, సయ్యిద్, సలీమ్, గులాం హుసైన్, జాఫర్, అబ్బాస్, సుబాన్, థారుద్దీన్, అహ్మద్, తదితరులు పాల్గొన్నారు.

# మహనీయుల త్యాగాలు మరువలేనివి...



**మొదటిపేజీ తరువాయి...** ఆయన విగ్రహానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం సబితా రెడ్డి మాట్లాడుతూ.... రాజకీయ సామాజిక విప్లవ యోధుడు బాబు జగ్జీవన్ రామ్ అని జాతీయ జనులను విద్యావంతులుగా ఆత్మాభిమానులుగా చెయ్యాలన్న ఆయన లక్ష్యం బీహార్ లోని షాబాద్ జిల్లా చాంద్వా గ్రామంలో 1908 ఏప్రిల్ 5న శోభీరామ్ బసంతి దేవి లకు జగ్జీవన్ రామ్ జన్మించారని పేర్కొన్నారు. ఆయన చదువుకున్న పాఠశాలలో మొదటిసారిగా అంటరానితనాన్ని అనుభవించాడని ఆ పాఠశాలలో విద్యార్థుల కోసం మంచినీటి సదుపాయాన్ని కల్పిస్తూ రెండు కుండలపై హిందూపాని ముస్లిం పని అని రాసి ఉంచే వారిని జగ్జీవన్ రామ్ హిందూపానీ కుండలో మంచినీరు తాగారని హిందూ విద్యార్థులు ఆ కుండలోని నీరు తాగే వారు కాదని ఈ ఉదంతంతో ఆగ్రహించిన ఆయన ఒక రాయి విసిరి ఆ కుండను బద్దలు చేశాడని అప్పుడు ఆ పాఠశాల ప్రధానోపాధ్యాయుడు హరిజన అని మరో కుండను ఏర్పాటు చేశాడని జగ్జీవన్ రామ్ ఆకుండను కూడా పగలగొట్టాడని ఇక చేసేదేమీ లేక ఆ పాఠశాల వారు ఒకే కుండ ను ఏర్పాటు చేశారని అన్నారు. ఈ సంఘటనలో గెలిచిన ఆయన ఉండే ఆవేదనతో కోపంతో నిండిపోయిందని ఆ అనుభవాలే ఆయన దళిత జనుల జాగృతి వైపు ముందుకు సాగడానికి ప్రేరణ ఇచ్చాయని అన్నారు. ఈ కార్యక్రమంలో మీర్పేట్ మున్సిపల్ కార్పొరేషన్ డిప్యూటీ మేయర్ తీగల విక్రమ్ రెడ్డి, బడంగ్పేట్ డిప్యూటీ మేయర్ ఇబ్రహం శేఖర్, ఆర్కాల కామేష్ రెడ్డి, బడంగ్పేట్ కార్పొరేటర్లు మీర్పేట్ కార్పొరేటర్లు కో ఆప్షన్ సభ్యులు వివిధ విభాగాలమంగళ అధ్యక్షులు అభిమానులు యువకులు, మహిళలు తదితరులు పాల్గొన్నారు.

## ఆదిభట్ల టీసీఎస్‌లో ఉద్యోగ అవకాశాలు.

తుర్కయంజాలు, మేజర్ న్యూస్ (మార్చి 5):ఆదిభట్ల టాటా కన్సంటెన్సీ సర్వీసెస్(టీసీఎస్)లో భద్రతా విభాగంలో(సెక్యూరిటీగా) ఉద్యోగ అవకాశాలు ఉన్నాయని నిర్వాహకులు తెలిపారు. రూ.24 వేల వేతనం, 12 గంటల పని వేళలు ఉంటాయన్నారు. ఆసక్తి గలవారు పదవ తరగతి సర్టిఫికెట్, ఆధార్, మెడికల్ సర్టిఫికెట్, ఐదు పాస్ పోర్ట్ సైజ్ ఫోటోస్‌తో అధిభట్ల టీసీఎస్‌లో సంప్రదించవచ్చన్నారు. మిగతా వివరాలకు ముఖేష్ 8019596044, టీ భూభన్ దాస్ 9603456953 నెంబర్‌లో సంప్రదించవచ్చని వారు తెలిపారు.

## వైభవంగా బాబు జగ్జీవన్ రామ్ జయంతి

**మొదటిపేజీ తరువాయి...** ముఖ్యఅతిథిలు రాష్ట్ర అంబేద్కర్ సంఘాల నాయకులు రాపోలు రాములు, జ్ఞానప్రచార వ్యవస్థాపకులు నల్ల బాబు, నాగారం మున్సిపల్ చైర్మన్ కౌకుట్ల చంద్రా రెడ్డిలు విచ్చేసి నివాళులు అర్పించారు. అనంతరం వారు ప్రసంగిస్తూ తొలి భారత ఉపప్రధాని బాబు జగ్జీవన్ రామ్ పోరాట యోధుడు అని, వ్యవసాయంలో విప్లవాత్మక మార్పులు తీసుకొచ్చి, సుదీర్ఘకాలం కేంద్ర మంత్రిగా పనిచేసిన అతి కొద్దిమందిలో ఆయన ఒకరని కొనియాడారు, బడుగు బలహీన వర్గాలకు ఎంతో మేలు చేసారని రానున్న తరాలకు వారి ఆశయాలను తీసుకెళ్లాలని సూచించారు.ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు బక్కని నర్సింగరావు, మంచాల పెంటయ్య కీసర మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు కోలా కృష్ణయాదవ్, కీసర మండల కాంగ్రెస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ రామిడి విజయ్ రెడ్డి, గోధుమకుంట గ్రామ ఎంపిటిసి మంచాల కిరణ్ జ్యోతి ప్రవీణ్, నాగారం మున్సిపల్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు ముప్పు శ్రీనివాస్ రెడ్డి, చొక్కాపురం శ్రీరాములు, కీసర మండల మాజి ఎంపీపీ రామరం సుజాత ఎడ్ల బాలయ్య, చినింగిని మల్లేష్, బండారు మధు యాదవ్, ఏలూరు శ్రీనివాస్, జీఎంఆర్ సేవా సంస్థ గుర్రం శ్రీధర్ రెడ్డి, కీసర మండల బీజేపీ పార్టీ ప్రధాన కార్యదర్శి కోలా బాలరాజు యాదవ్, కోలా నవీన్ యాదవ్, దమ్మాగుడ మున్సిపాలిటీ కౌన్సిలర్ సురేఖ కొత్త భాస్కర్ గౌడ్, నాను నాయక్, పోలు సంతోష్ గౌడ్, మాజి ఎంపిటిసి కొమ్ము మల్లేష్, కూరం సంగీత రాము, చీర్యాల మాజి సర్పంచ్ పులగర్ల శ్రీనివాస్, బోడ శ్రీనివాస్ , చీర్యాల గ్రామ మాజి ఉప సర్పంచ్ జిల్లాల తిరుమల రెడ్డి, బర్లపాటి రమేష్, రామిడి రామ్ రెడ్డి, బత్తుల వేణు, చినింగని భూపాల్, మాజి ఉపాధ్యక్షులు గంగి ఆంజనేయులు, బంటు శ్రీనివాస్, గుజ్జుక నర్మదా, అక్కపెల్లి అర్జున్, కీసర గుట్ట ట్రస్ట్ మెంబర్ రాగుల రమేష్ ముదిరాజ్, పండుగ రాజలింగం ముదిరాజ్, చింత రామాంజనేయులు, వెల్పులు శ్రీనివాస్, పండుగ రాజలింగం, సైదులు మహరాజ్, డేవిడ్, పండుగ రేవంత్, బండ్లగుడ రేవంత్, శ్రీరామ్, బత్తం శ్రీనివాస్, కాన్ బాబు, తాత రావు, సాయి రామ్, అలాగే కీసరమండల ఉపాధ్యక్షులు పారునంది వేణుగోపాల్, కోశాధికారి శ్యామ్, సంయుక్త కార్యదర్శులు కంచెమిది సంతోష్, బత్తుల ఆంజనేయులు, కట్ట శంకరయ్య, గంగి సుధాకర్, మొరుగు నవీన్‌లు పాల్గొన్నారు.

# ఘనంగా పార్వతీపరమేశ్వరుల కళ్యాణం, రథోత్సవం


రథోత్సవం నిర్వహిస్తున్న భక్తులు



కుల్కచర్ల రూరల్,మేజర్ న్యూస్ (ఏప్రిల్ 05) శ్రీ పాంబండ రామలింగేశ్వర స్వామి బ్రహ్మోత్సవాలు ఘనంగా కొనసాగుతున్నాయి. కుల్కచర్ల మండలం బండవెల్కిచర్ల గ్రామ పరిధిలోని శ్రీ పాంబండ రామలింగేశ్వర దేవస్థానంలో గురువారం రాత్రి సమయంలో పార్వతీపరమేశ్వరుల కళ్యాణోత్సవం వైభవోపేతంగా కొనసాగింది. భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని కళ్యాణోత్సవం పాల్గొన్నారు. శుక్రవారం తెల్లవారుజామున రామలింగేశ్వర స్వామి రథోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. మండల పరిధిలోని ఆయా గ్రామాలకు చెందిన భక్తజనం రథోత్సవంలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో ఆలయ చైర్పర్సన్ నర్సమ్మరాములు, ఇఒ సుధాకర్, పాలకమండలి కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ సీనియర్ నాయకుడి కుటుంబానికి తిరుపతిరెడ్డి పరామర్శ



కాంగ్రెస్ సీనియర్ నాయకుడు రామచంద్రారెడ్డి కుటుంబ సభ్యులతో మాట్లాడుతున్న తిరుపతిరెడ్డి

బొంరాస్‌పేట్, మేజర్ న్యూస్ (ఏప్రిల్ 5): కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు రామచంద్రారెడ్డి తల్లి ఇటీవలే అనారోగ్యంతో చనిపోయారు. ఈ విషయాన్ని తెలుసుకున్న పార్టీ కొడంగల్ నియోజకవర్గ ఇంచార్జ్ తిరుపతిరెడ్డి శుక్రవారం ఆయన ఇంటికి వెళ్లి కుటుంబ సభ్యులను పరామర్శించారు. రామచంద్రారెడ్డి తల్లి మృతికి సానుభూతిని వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు నర్సిములుగౌడ్, అంజిల్‌రెడ్డి, జయక్రిష్ణ, నర్సిములునాయుడు, మల్లికార్జున్, యం.మల్లికార్జున్, తుంకిమెట్ల దేశ్యనాయక్, కుమ్మరి క్రిష్ణ, మొగులయ్యగౌడ్ తదితరులు పాల్గొన్నారు.

### ముదిరాజ్ ఎంప్లాయిస్ అండ్ ప్రొఫెషనల్ అసోసియేషన్ ఆధ్వర్యంలో

# పల్లెదరువు పాటల విడుదల



పాటలు విడుదల చేస్తున్న దృశ్యం

కుల్కచర్ల రూరల్,మేజర్ న్యూస్ (ఏప్రిల్ 05)ముదిరాజ్ ఎంప్లాయిస్ అండ్ ప్రొఫెషనల్ అసోసియేషన్ ఆధ్వర్యంలో శుక్రవారం కుల్కచర్ల మండలం బండవెల్కిచర్ల గ్రామ పరిధిలోని శ్రీ పాంబండ రామలింగేశ్వర స్వామి దేవస్థానంలో పల్లెదరువు అనే జానపదగేయలను విడుదల చేశారు. ఈ సందర్భంగా మెపా రాష్ట్ర సాంస్కృతికకార్యదర్శి పడగాల నర్సింలు మాట్లాడుతూ... గ్రామీణ ప్రాంత పల్లెప్రజల జీవనవిధానాన్ని తెలియజేసేలా పాటలను రూపొందించి ప్రజలకు చేరువచేసేలా కృషిచేస్తామని పెర్కొన్నారు. అదేవిధంగా మెపా రాష్ట్ర సాంస్కృతిక కార్యదర్శిగా నూతనంగా నియమించడం పట్ల రాష్ట్ర అధ్యక్షులు పులిదేవేందర్ కు ధన్యవాదాలు తెలుపుతున్నామని అన్నారు. ఈ కార్యక్రమంలోరాష్ట్ర మెపా గౌరవ అధ్యక్షులు జగన్ మోహన్, స్థానిక నాయకులు చంద్రలింగం, వెంకటయ్య, గోవర్ధన్, రాఘవేందర్, తదితరులు పాల్గొన్నారు.

# ప్రాచీన కళలను ప్రోత్సహిస్తాం..

- కిసాన్ మోర్చా రాష్ట్ర ఉపాధ్యక్షుడు మారుతి కిరణ్ భునేటి



ఆర్థిక సహాయం అందిస్తున్న మారుతి కిరణ్

కుల్కచర్ల రూరల్, మేజర్ న్యూస్ (ఏప్రిల్ 05)ః ప్రాచీన కళలను ప్రోత్సహిస్తాం అని కిసాన్ మోర్చా రాష్ట్ర ఉపాధ్యక్షుడు మారుతి కిరణ్ భూనేటి అన్నారు. కుంకచర్ల మండల కేంద్రంలో నిర్వహిస్తున్న శ్రీశ్రీశ్రీ పోతులూరి వీరబ్రహ్మేంద్రస్వామి వీధి నాటకానికి ఆర్థిక సహాయం అందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... అంతరించిపోతున్న ప్రాచీన కళలను కళ్ళకు కట్టినట్టుగా చూపించడం ఎంతో ఆనందంగా ఉందన్నారు. ఈ కార్యక్రమంలో బిజెపి వికారాబాద్ జిల్లా కార్యవర్గ సభ్యులు గాదె మహిపాల్, ఎస్సీ మోర్చా జిల్లా ప్రధాన కార్యదర్శి సంఘం శ్రీనివాస్, బిజెపి సీనియర్ నాయకులు చంద్రలింగం, మాజీ ఉపసర్పంచ్ పాండురంగాచారి, కుల్కచర్ల మండలం కోశాధికారి కాటన్ పల్లి మహిపాల్, శక్తి కేంద్ర ఇన్చార్జి నీరటి కర్ణయ్య, వికారాబాద్ జిల్లా బీజేవైఎం ప్రోగ్రాం కోఆర్డినేటర్ అనిల్ కుమార్, బిజెపి నాయకులు నరసింహ, శ్రీశైలం తదితరులు పాల్గొనడం జరిగింది.

# సేంద్రియ ఎరువు విక్రయం

- మొక్కల ఎదుగుదలకు ఎరువులు ఎంతో ఉపయోగం
- పీర్జాదిగూడ కమిషనర్ త్రిలేశ్వరరావ్



మేడిపల్లి మేజర్ న్యూస్ (ఏప్రిల్ 05)ః తడి చెత్త ద్వారా డంపింగ్ యార్డులో తయారు చేయబడ్డ సేంద్రియ ఎరువు విక్రయిస్తున్నట్లు పీర్జాదిగూడ మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్ త్రిలేశ్వర రావు ఒక ప్రకటనలో తెలిపారు. నగర పరిధిలోని ఇండ్లు, వాణిజ్య సముదాయాల నుంచి ఎకరించిన చెత్త నుంచి డంపింగ్ యార్డులో సేంద్రియ పద్దతిలో తయారు చేసిన ఎరువు కిలో రూ.10 చొప్పున అమ్ముతున్నట్లు పేర్కొన్నారు. డంపింగ్ యా మున్సిపల్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన కౌంటర్లలో ఎరువును విక్రయిస్తున్నామన్నారు. ఈ ఎరువు మొక్కల ఎదుగుదలకు ఎంతో ఉపయోగకారి ఉంటుందని. ఈ అవకాశాన్ని ప్రకృతి ప్రేమికులు. మొక్కలు, తోటల పెంపకందారులు వి నియోగించుకోవాలని ఆయన కోరారు.

# మత సామరస్యతకు ప్రతీక ఇఫ్తార్ విందు

- మండల కేంద్రంలో కాంగ్రెస్ సీనియర్ నాయకులు
- పేరి రాజేందర్ రెడ్డి ఆధ్వర్యంలో ఇఫ్తార్ విందు



యాలాల్, మేజర్‌న్యూస్ (ఎప్రిల్ 05)ః యాలాల్ మండల కేంద్రంలో శుక్రవారం పవిత్ర రంజాన్ పురస్కరించుకుని యాలాల సీనియర్ నాయకులు పేరి రాజేందర్ రెడ్డి ఆధ్వర్యంలో మైనారిటీ సోదరులకు రంజాన్ సందర్భంగా ఇఫ్తార్ విందు ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. మత సామరస్యతకు ప్రతీక ఇఫ్తార్ విందు మైనార్టీల సంక్షేమానికి కాంగ్రెస్ పార్టీ ప్రాధాన్య ఇస్తుంది అన్నారు. ఈ కార్యక్రమంలో వికారాబాద్ జిల్లా కో ఆప్షన్ సంఘం అధ్యక్షులు అక్బర్ బాబా, గ్రామ కమిటీ అధ్యక్షులు రాపోల్ నాగయ్య, ఉపాధ్యక్షులు గోనెగారి శ్రీనివాస్ (చిన్నా), ప్రధాన కార్యదర్శి హైమద్, సహాయ కార్యదర్శి గొల్ల చందుసినియర్ నాయకులు కార్య కర్తలు అన్నారం రాములు, మైను,అచ్చుతాపూ ర్ మాజీ సర్పంచ్, మధుసూదన్ రెడ్డి రాఘపూర్ మాజీ సర్పంచ్ అమర్నాథ్ రెడ్డి,జిలాని, సంకా రంలాలు, గోవిందరావుపేట్ బషీర్, బి నర్సింలు,అజ్జు, జబ్బర్, తదితరులు ఇఫ్తార్ విందులో పాల్గొన్నారు.



# కాచవాని సింగారంలో బాబు జగ్జీవన్ రామ్‌కు ఘన నివాళులు



బాబు జగ్జీవన్ రామ్ చిత్ర పటానికి నివాళులు అర్పిస్తున్న నాయకులు.

ఘట్‌కేసర్ రూరల్, మేజర్ న్యూస్(ఏప్రిల్ 05) : ఘట్‌కేసర్ మండలం కాచవాని సింగారం గ్రామంలోని స్థానిక అంబేద్కర్ సంఘం అధ్యక్షుడు చుంచు నవీన్ ఆధ్వర్యంలో మహనియు డు, సంఘ సంస్కర్త స్వాతంత్ర్య సమరయోధుడు, భారత మాజీ ఉప ప్రధాని డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్ 116వ జయంతి సందర్భంగా అంబేద్కర్ విగ్రాహం వద్ద జగ్జీవన్ రామ్ చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో దళిత సంఘం నియోజకవర్గం నాయకులు కిన్నెర రవీందర్, కాంగ్రెస్ పార్టీ మండల ఎస్సీ సెల్ అధ్యక్షుడు నాగులపల్లి శ్రీనివాస్, బిజెపి పార్టీ మండల ఎస్సీ సెల్ ప్రధాన కార్యదర్శి కిన్నెర రత్నాకర్, బీఆర్ఎస్ పార్టీ మండల మైనార్టీ సెల్ అధ్యక్షుడు ముస్తాఫా, అంబేద్కర్ సంఘం నాయకులు చుంచు నర్సింగ్ రావు, చుంచు యాదగిరి, చుంచు సన్నీ తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా బాబు జగ్జీవన్ రామ్ జయంతి



లింగాపూర్‌లో బాబు జగ్జీవన్ రామ్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించిన నాయకులు.

ఘట్‌కేసర్ రూరల్, మేజర్‌న్యూస్(ఏప్రిల్ 05) : ఘట్‌కేసర్ మండలం ఘణపూర్ గ్రామ పరిధి లింగాపూర్‌లోని నవ చైతన్య యుజవన సంఘం ఆధ్వర్యంలో మహనియుడు, సంఘ సంస్కర్త స్వాతంత్ర్య సమరయోధుడు, భారత మాజీ ఉప ప్రధాని డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్ 116వ జయంతి సందర్భంగా జగ్జీవన్ రామ్ విగ్రహానికి పూలమాల వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ బి బ్లాక్ అధ్యక్షుడు వేముల మహేష్ గౌడ్, కాంగ్రెస్ పార్టీ మండల ఉపాధ్యక్షుడు గుర్జకుంట నర్సింహా, నాయకులు నానావత్ రూప్ సింగ్ నాయక్, వేముల సత్తయ్య గౌడ్, వేముల రాజు, మేడ్చల్ ఎస్టీ సెల్ అధ్యక్షుడు నానావత్ సురేష్ నాయక్, గడ్డం శ్రీనివాస్, జంగా శ్రీను, గుగ్గిళ్ళ చంద్రారెడ్డి, చుంచు సంజీవ, పాషా, నవ చైతన్య సంఘం సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్, బీఆర్ఎస్ దొందు దొందే - బిజెపి అభ్యర్థి బూర నర్సయ్య గౌడ్



ఇబ్రహీంపట్నం, మేజర్ న్యూస్ (ఏప్రిల్ 05): కాంగ్రెస్, బీఆర్ఎస్ దొందు దొందే అని బిజెపి అభ్యర్థి బూర నర్సయ్య గౌడ్ విమర్శించారు. శుక్రవారం రంగారెడ్డి జిల్లా ఇబ్రహీంపట్నం మండల కేంద్రంలో బిజెపి పార్టీ పిలుపుమేరకు కిసాన్ మోర్చా జిల్లా అధ్యక్షులు జక్క రవీందర్ రెడ్డి ఆధ్వర్యంలో రైతు సత్యాగ్రహ కార్యక్రమానికి భువనగిరి పార్లమెంట్ బిజెపి అభ్యర్థి డాక్టర్ బూర నర్సయ్య గౌడ్ ముఖ్య అతిథులుగా హాజరై మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల ముందు ప్రజలకు ఇచ్చిన హామీలు అమలు చేయడంలో ఘోరంగా విఫలం చెందిందని విమర్శించారు. కాంగ్రెస్ ప్రభుత్వం రైతులకు రుణమాఫీ, రైతుబంధు, రైతు బీమా తో పాటు 15వేల రూపాయలు రైతు భరోసా క్రింద రైతుల ఖాతాలో జమ చేస్తామని వాగ్దానాలు చేసి ఊసెత్తడం లేదని ప్రశ్నించారు. ఆరు గ్యారంటీ సంక్షేమాల పథకాల పేరుతో ప్రజలను మోసం చేసి గద్దెనెక్కారని వాపోయారు. వేసవికాలంలో ఎండల తీవ్రతతో వ్యవసాయ పంటలు ఎండిపోయి, త్రాగునీటికి ప్రజలు అనేక ఇబ్బందులకు గురవుతున్నా కాంగ్రెస్ ప్రభుత్వం పట్టించుకోవడం లేదని అన్నారు. రాబోయే పార్లమెంట్ ఎన్నికల్లో మోడీ సంక్షేమ పథకాలే భారీ మెజారిటీతో గెలిపిస్తాయని ధీమా వ్యక్తం చేశారు. అనంతరం బిజెపి జిల్లా అధ్యక్షులు బొక్క నరసింహారెడ్డి మాట్లాడుతూ పాలమూరు ఎత్తిపోతల ప్రాజెక్టును పూర్తి చేసి రంగారెడ్డి జిల్లాను సస్యశ్యామలం చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ధరణి కమిటీ వల్ల ప్రజలకు ఒరిగేదేం లేదని అన్నారు. గతంలో బీఆర్ఎస్ ప్రభుత్వం అనుసరించిన విధానాలే నేడు కాంగ్రెస్ ప్రభుత్వం అనుసరించి పేద ప్రజల నడ్డి విరుస్తుందని అన్నారు. రైతులపై చిత్తశుద్ధి ఉంటే రైతు ఆత్మహత్యలు నివారించాలని డిమాండ్ చేశారు. రైతుల సమస్యలు పరిష్కరించకుంటే రైతుల పక్షాన నిలబడి ఉద్యమాలను ఉధృతం చేస్తామని ప్రభుత్వాన్ని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో జాతీయ కిసాన్ మోర్చా కార్యవర్గ సభ్యులు పాపయ్య గౌడ్, సామ రంగారెడ్డి, కొప్పు భాష, బోసుపల్లి ప్రతాప్, నాయిని సత్యనారాయణ, ముత్యాల భాస్కర్, దండెం శ్రీశైలం, బూడిద నర్సింహారెడ్డి, బాలు నాయక్, కార్యకర్తలు, రైతులు, తదితరులు పాల్గొన్నారు.




# ఘనంగా డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్ జయంతి వేడుకలు



తలకొండపల్లి, మేజర్న్యూస్ (ఏప్రిల్ 05) : సమతావాది, స్వాతంత్ర్య పోరాట యోధుడు, నవీన భారత నిర్మాణంలో కీలక పాత్ర పోషించిన రాజకీయ వేత్త, స్వతంత్ర సమరయోధుడు, సంఘసంస్కర్త ,భారత పార్లమెంటుతో పాటుగా అనేక పదవులు నిర్వహించిన వ్యక్తి, భారత ప్రధాని డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్ 117 జయంతి ఉత్సవాలు శుక్రవారం ఘనంగా నిర్వహించారు. మండల కేంద్రంలోని గ్రామపంచాయతీలో పేరుమాండ్ల మాజీ సర్పంచ్ లలిత జ్యోతయ్య ఆధ్వర్యంలో అదేవిధంగా అంబేద్కర్ భవన్లో పోతుగంటి కృష్ణ మాదిగ ఎమ్మార్పీస్ రంగారెడ్డి జిల్లా అధ్యక్షతన డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించడం జరిగింది. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ డాక్టర్ బాబుజగ్జీవన్ రామ్ స్వాతంత్ర పోరాటంలో తనదైన శైలిలో ఉన్నత విద్యావంతుడిగా కీలక పాత్ర పోషించారు. దేశ అభివృద్ధిలో భాగంగా రాజ్యాంగ పరిషత్ నుంచి మొదలుకుని పార్లమెంటులో ప్రధానమంత్రి పదవి కాకుండా అన్ని మంత్రి పదవులు నిర్వహించాడు. ఎమర్జెన్సీ తర్వాత భారత దేశానికి సరైన నాయకుడు డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్ అని గుర్తించి కూటమిలో జగ్జీవన్ రామ్ ప్రధానమంత్రి అవుతారని చెప్పి దేశ ప్రజలు అత్యంత మెజారిటీతీ కట్టబెట్టారు. ఇలా చెప్పుకుంటూ వస్తే ఈ దేశంలో అంబేద్కర్ తర్వాత సమాజానికి అంత సేవలను అందించిన బహుజన మహనీయుడు డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్ అని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పూలే అంబేద్కర్ జాతరకమిటి అధ్యక్షులు సుధాకర్, తలకొండపల్లి మాజీ సర్పంచ్ దోమ మోహన్రెడ్డి, రఘురాములు, సీనియర్ నాయకులు డేవిడ్, పెరుమాండ్ల జ్యోతయ్య, జోగు రమేష్ ఎంపిటీపి, ధర్వుల శంకర్ సీనియర్ పాత్రికేయులు, పోతుగంటి యాదయ్య మాజీ ఉప్ప సర్పంచ్, పద్మ అనిల్ ముదిరాజ్ మాజీ ఉప్ప సర్పంచ్, పోతుగంటి కృష్ణ మాదిగ ఎమ్మార్పీస్ రంగారెడ్డి జిల్లా అధికారప్రతినిది, పోతుగంటి శ్రీకాంత్ మాదిగ ఎమ్మెస్ఎప్ జిల్లా అధికార ప్రతినిధి, గొడిగె వెంకటేయ్య, కోటీశ్వర్, గుడ్ల వెంకటయ్య, పోతుగంటి శేఖర్, యాదయ్య, కిరణ్, ప్రహ్లద్, యాదయ్య, తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా యాచారంలో బాబు జగ్జీవన్ రామ్ జయంతి వేడుకలు

- తొలి ఉప ప్రధానమంత్రిగా సేవలు - సుమారు 40 సం. రాజకీయ అనుభవం.

- జాతిపిత బాటలో పయనించి... -అంతరాని వారి శ్రేయాస్కు జీవితాని అంకితం



యాచారం మేజర్ న్యూస్ (ఏప్రిల్ 05): బాబు జగ్జీవన్ రావ్ ప్రఖ్యాతిగాంచిన తన జీవితాన్ని ఉచితం చేసిన దళిత చిహ్నం.ఆయన ఒక సామాన్య రైతు కుటుంబంలో జన్మించారు. స్వాతంత్రం వచ్చిన తర్వాత తొలి ఉప ప్రధానిగా సేవలందించారు. ఆయనకు సుమారు 40 సంవత్సరాలుగా రాజకీయ అనుభవం. గొప్ప రాజకీయ వేత్త. సామాజిక సామానత్వం కోసం జీవితకాలం పోరాడిన గొప్ప నాయకుడు. బడుగు బలహీన వర్గాలకు నిరంతరం కృాషి చేసిన మహనీయుడు.యాచారం మండలంలో పలు గ్రామాలలో బాబు జగ్జీవన్ రావు జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు.మొండి గౌరెల్లి లో బాబు జగ్జీవన్ రావ్ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ బండిమీద కృాష్ణ. బిజెపి మండల అధ్యక్షుడు తాండ్ర రవీందర్. అంబేద్కర్ యువజన సంఘం నాయకులు గొడుకాండ్ల ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు.గునుగల్ గ్రామంలో మాజీ వైస్ ఎంపీపీ గజ్జి రామకృాష్ణ ఆధ్వర్యంలో బాబు జగ్జీవన్ రావు విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో మాజీ డైరెక్టర్ మచ్చ లక్ష్మణ్. మాజీ ఎంపిటిసి కాశమల్ల యాదయ్య. మచ్చ రాందాస్. అశోక్. కుంటి నరసింహ. కృాష్ణమూర్తి. మధుసూదన్ త´ ది త´ ం´ ు ల ు పాల్గొన్నారు. గునుగల్ గ్రామంలో ప్రాథమిక సహకార సంఘం మండల చైర్మన్ రాజేందర్ రెడ్డి ఆధ్వర్యంలో బాబ్ జగ్జీవన్ రావ్ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో పార్టీ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.





## హిందూ, ముస్లింల ఐక్యతకు ప్రతీక ఇఫ్తార్ విందులు...



జల్ పల్లి, మేజర్ న్యూస్ (ఏప్రిల్05):ఇఫ్తార్ విందులు హిందూ ముస్లిం ఐక్యతకు నిదర్శనం అని మహేశ్వరం నియోజకవర్గ కాంగ్రెస్ ఇంచార్జి కిచ్చన్న గారి లక్ష్మారెడ్డి అన్నారు.జల్ పల్లి మున్సిపాలిటీ కాంగ్రెస్ పార్టీ కోఆర్డినేటర్ షేక్ జహంగీర్ ఆధ్వర్యంలో శుక్రవారం మరాఠ భవన్ లో ఏర్పాటుచేసిన ఇఫ్తార్ విందులో కేఎల్ఆర్ ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు.షేక్ జహంగీర్ కు లక్ష్మారెడ్డి ఖర్జూర పండు తినిపించి ఉపవాసాన్ని విరమింప చేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.రంజాన్ మాసంలో ఉపవాసం చేసే ముస్లిం సోదరులు నియమ నిష్ఠలతో ఎంతో పవిత్రంగా ఉపవాస దీక్ష చేస్తారన్నారు. జల్ పల్లి మున్సిపాలిటీ పరిధిలో అన్ని పండుగలను హిందూ ముస్లింలు కలిసిమెలిసి ఒక కుటుంబం లాగా జరుపుకుంటారన్నారు. హిందూ, ముస్లిం సోదరులు అన్నదమ్ముల కలిసి మెలిసి రంజాన్ ఉపవాస దీక్షలో పాల్గొనడం శుభసూచికం అన్నారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు దేప భాస్కర్ రెడ్డి,చింత కింది నవీన్ గౌడ్, మస్నరవి, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## నూతన వధూవరులను ఆశీర్వదించిన మాజీ మంత్రి



బాలాపూర్ మేజర్ న్యూస్( ఏప్రిల్ 05): పెద్ద బావి మల్లారెడ్డి గార్డెన్ లో నూతన వధూవరులను ఆశీర్వదించిన మాజీ మంత్రి.మహేశ్వరం నియోజకవర్గంలోని బడంగ్పేట్ మున్సిపల్ కార్పొరేషన్ పెద్దబావి మల్లారెడ్డి గార్డెన్ లో కర్రే కిష్టన్న కుమారుడు కర్రే సాయి కుమార్ వివాహ శుభకార్యాలలో పాల్గొని వధూవరులని ఆశీర్వదించారు. అదేవిధంగా పలు వివాహ శుభకార్యాలలో రాష్ట్ర మాజీ విద్యాశాఖ మంత్రి మహేశ్వరం నియోజకవర్గ శాసన సభ్యురాలు సబితా ఇంద్రారెడ్డి వధూవరులను ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో బడంగ్పేట్ బి ఆర్ఎస్ ఫ్లోర్ లీడర్ సూర్ణ గంటి అర్జున్, స్థానిక కార్పొరేటర్లు,భీమిడి జంగారెడ్డి,దీప్లాల్ చౌహన్,బోయపల్లి శేఖర్ రెడ్డి,యాదయ్య, అశోక్,సోషల్ మీడియా కన్వీనర్ సాంబశివ,అభిమానులు మహిళలు, పాల్గొన్నారు.

## జిల్లా గ్రంథాలయాన్ని సందర్శించిన మాజీ మంత్రి సబితా ఇంద్రారెడ్డి



బాలాపూర్ మేజర్ న్యూస్( ఏప్రిల్ 05): మహేశ్వరం నియోజకవర్గంలోని బడంగ్పేట్ మున్సిపల్ కార్పొరేషన్ ఇంద్రారెడ్డి స్మారక భవనం రంగారెడ్డి జిల్లా గ్రంథాలయ సంస్థను రాష్ట్ర మాజీ విద్యాశాఖ మంత్రి మహేశ్వరం నియోజకవర్గ శాసన సభ్యురాలు సబితా ఇంద్రారెడ్డి సందర్శించారు. అక్కడకు వచ్చేసిన విద్యార్థులను అక్కడ ఉన్న సదుపాయాలు సమస్యలను అడిగి తెలుసుకున్నారు. మీరు అడిగిన పుస్తకాలు లేని పక్షంలో గ్రంథాలయ పాలకుల కి నోటు రాసి ఇచ్చిన తక్షణమే అట్టి పుస్తకాలు విద్యార్థులకు అందుబాటులో ఉంచేందుకు అధికారులు ప్రయత్నం చేయాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ఎస్. అర్జున్,బి. జంగారెడ్డి, బోయపల్లి శేఖర్ రెడ్డి,శ్రీనివాసరాజు అభిమానులు యువకులు తదితరులు పాల్గొన్నారు.



# ఉపాధి కూలీలకు వడదెబ్బ పట్ల జాగ్రత్తలపై అవగాహన

## ఎం.బి.బి.ఎస్ డాక్టర్ గోపాల్



బషీరాబాద్ మేజర్ న్యూస్ ( ఏప్రిల్ 05): బషీరాబాద్ మండలం పరిధిలోని మంతటి గ్రామంలో జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం కూలీలకు వడదెబ్బ పట్ల జాగ్రత్తా ల పై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఏప్రిల్, మే నెలల్లో అధిక ఉష్ణోగ్రతలతో వేడి గాలుల కారణంగా వడదెబ్బతో ప్రాణాలకు ప్రమాదం వాటిల్లే అవకాశం ఉందని ప్రజలు వడదెబ్బకు గురికాకుండా జాగ్రత్తలు తీసుకోవాలని. నవల్గ. పి హెచ్ సీ డాక్టర్ గోపాల్ ఎంబిబిఎస్ సూచించారు. శుక్ర వారం మండలం పరిధిలోని మంతటి, కొర్విచెడ్, తదితర గ్రామాల్లో వేసవికాల ంలో వడదెబ్బ నుంచి రక్షణకు ప్రజలు తీసుకోవలసిన జాగ్రత్తల గురించి జిల్లా వైద్యాధికారుల ఆదేశాల మేరకు అవగాహన సమావేశాలు ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో డాక్టర్ గోపాల్ మాట్లాడుతూ వేసవికాలంలో ఎక్కువ సమయం ఎండలో తిరగడంతో వడదెబ్బకు గురవుతారని దీంతో శరీరంలో నీరు ఖనిజల వనములు చెమట రూపంలో పోవటం వలన నీరసం ఏర్పడి డీహైడ్రేషన్కు గురవుతారని ఎక్కువ సమయం ఎండలో ఉండరాదని డాక్టర్ గోపాల్ సూచించారు. వడదెబ్బ వలన ఒకేసారి తీవ్రమైన జ్వరం, తలనొప్పి, తలతిప్పుట, వాంతులు విపరీతమైన చెమటలు పట్టడం, చర్మం పొడిగా మారటం, మూర్ఛపోవుట, ఒకటి రెండుసార్లు నీళ్ల ఐ విరేచనాలు, నాడీ బలహీనంగా కొట్టుకొనుట, రక్తపోటు - తగ్గుట, నాలుక తడారిపోవటం, శరీరానికి కావలసిన నీరు తగినంత అందకపోవడంతో హృదయము, మూత్రపిండాలు మొదలగు సున్నితమైన అవయవములు తమ తమ పనులు నిర్వర్తించకపోవుట వలన మనిషి చనిపోవడం జరుగుతుందని తెలిపారు. ఎండలో ఎక్కువ సమయం ఉండరాదని, వ్యవసాయదారులు వ్యవసాయ కూలీలు ఉదయం 10 గంటల లోపు సాయంత్రం నాలుగు గంటల తర్వాత పనులు చేసుకోవాలని, ఎండలో పని చేయాల్సి వస్తే ప్రతి గంటకు చల్లని నీరు తాగాలని తలభాగం తగిన రక్షణకై తెల్లని గుడ్డ, లేదా టోపీ పెట్టుకుని, పలచమైన తెల్లని దుస్తులు ధరించి రోజుకు పదిహేను గ్లాసుల నీళ్లు తాగి వడ దెబ్బ నుండి కాపాడుకోవాలన్నారు. ఆస్పత్రుల్లో లభించే ఓఆర్ఎస్ ద్రావణం లేదా నిమ్మకాయరసం, కొబ్బరినీళ్లు, మజ్జిగ మొదలగు పానీయాలు తరుచుగా తీసుకోవాలని డాక్టర్ గోపాల్,సూచించారు. వడదెబ్బ తగిలిన వ్యక్తిని వెంటనే చల్లని ప్రదేశానికి తరలించి 108 కు ఫోన్ చేసి సమీపంలోని ప్రభుత్వ ఆస్పత్రికి వెంటనే తరలించాలని సూచించారు. ప్రతి గ్రామంలో ఆశ కార్యకర్తలు, అంగన్వాడీ టీచర్లు, వైద్య సిబ్బంది ఆయా గ్రామాలలో జరిగే మహిళా సమావేశాలకు హాజరై వడదెబ్బ వల్ల కలిగే పరిణామాల గురించి అవగాహన కల్పించాలని సూచించారు. అందరికీ అందుబాటులో ఉండే ప్రాంతాల్లో, ఉపాధి కూలీలకు ఓ ఆర్ ఎస్ పాకెట్లను పంపిణీ చేయాలన్నారు. కార్యక్రమాల్లో ఆరోగ్య కార్యకర్తలు, ఆశా కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



# బాబు జగ్జీవన్ రాం జీవితం స్పూర్తి దాయకం

- జిల్లా రెవెన్యూ అధికారి హరి ప్రియ
- మేడ్చల్ కలెక్టరేట్ ఘనంగా జయంతి వేడుకలు



మేడ్చల్ జిల్లా ప్రతినిధి, మేజర్ న్యూస్ (ఏప్రిల్ 05): దేశ స్వాతంత్ర్య సమర యోధుడు, భారత మాజీ ఉప ప్రధాని బాబూ జగ్జీవన్ రామ్ జీవితం స్ఫూర్తి దాయకమని మేడ్చల్ జిల్లా రెవెన్యూ అధికారిణి హరిప్రియ అన్నారు. బాబు జగ్జీవన్ రామ్ 117 వ, జయంతి ఉత్సవాలను పురస్కరించుకుని శుక్రవారం రోజున మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా కలెక్టరేట్ ప్రజావాణి హాల్ లో బాబు జగ్జీవన్ రామ్ జయంతి సందర్భంగా జ్యోతి ప్రజ్వలన చేసి, చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ..దళిత సమాజాభివృద్ధికోసం జగ్జీవన్ రామ్ చేసిన సేవలు అమోఘమని కొనియాడారు. ఈ కార్యక్రమంలో ఏ. ఓ,రామ్మోహనరావు, జిల్లా షెడ్యూల్డ్ కులాల అభివృద్ధి అధికారి వినోద్ కుమార్, తదితరులు పాల్గొన్నారు.

## నేడు తుక్కుగూడలో జరిగే కాంగ్రెస్ పార్టీ

# జనజాతర సభను సక్సెస్ చేద్దాం

- నేడే కాంగ్రెస్ మెనిఫెస్టో విడుదల
- తాండూరు ఎమ్మెల్యే మనోహర్ రెడ్డి వెల్లడి

తాండూరు మేజర్ న్యూస్ (ఏప్రిల్ 05): నరంగారెడ్డి జిల్లా మహేశ్వరం మండలం తుక్కుగూడ లో నేడు శనివారం నాడు జరుగనున్న కాంగ్రెస్ పార్టీ జన జాతర సభను సక్సెస్ చేయడం కోసం తాండూరు ఎమ్మెల్యే మనోహర్ రెడ్డి శ్రీకారం చుట్టారు. తాండూరు సెగ్మెంట్ ప్రాంతంలో నుండి జనంను పెద్ద సంఖ్యలో తరలించడానికి అన్నీ ఏర్పాట్లు చేస్తున్నారు.తాండూరు టౌన్ తోపాటు ఈ సెగ్మెంట్ లోని తాండూరు, బషీరాబాద్, యాలల్, పెద్దేముల్, కోట్ పల్లి మండలాల నుంచి పెద్ద సంఖ్యలో ప్రజలను తరలించనున్నారు. ఇందుకుగాను ఎమ్మెల్యే మనోహర్ రెడ్డి అన్నీ ఏర్పాట్లు చేసి ఆయా మండలాలకు చెందిన నేతలకు బాధ్యతలు అప్పగించారు. ప్రతి మండలానికి, గ్రామాల వారిగా బస్ ఏర్పాట్లు చేస్తున్నారు. ఈ బహిరంగ సభకు కాంగ్రెస్ పార్టీకి చెందిన జాతీయ నేతలు హాజరవుతున్నారు.

అందుకుగాను జనంను పెద్ద సంఖ్యలో తరలించాలని ఎమ్మెల్యే మనోహర్ రెడ్డి ముందుండి ఏర్పాట్లు చేస్తున్నారు.ఈ సభను విజయవంతం చేయాలని ఎమ్మెల్యే మనోహర్ రెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు. కాంగ్రెస్ పార్టీ ఎప్పుడు పేద ప్రజలకు అండగా ఉంటుంది అని ఆయన అన్నారు.



# గొప్ప సంఘసంస్కర్త బాబు జగ్జీవన్ రామ్



బాబు జగ్జీవన్ రామ్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పిస్తున్న నాయకులు

కోటపల్లి మేజర్ న్యూస్ (ఏప్రిల్ 05): స్వతంత్ర సమరయోధుడిగా, సంఘసంస్కర్తగా, రాజకీయవేత్తగా జగ్జీవన్ రామ్ దేశానికి విశేష సేవలు అందించారని కాంగ్రెస్ పార్టీ నాయకులు మాజీ సర్పంచ్ జంగం సంగయ్య కొనియాడారు. శుక్రవారం కోటపల్లి మండల కేంద్రంలోని బస్టాండ్ వద్ద జగ్జీవన్ రామ్ జయంతి వేడుకలను పురస్కరించుకొని ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... అణగారిన వర్గాలు, కార్మికులకు హక్కులు కల్పించడంలో ఎంతో కృషి చేశారన్నారు. మహనీయుని మార్గంలో ప్రతి ఒక్కరూ నడవాల్సిన బాధ్యత ఉందని ఆయన గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ పతంగి మంజుల పాండు, మహేందర్, మాజీ జెడ్పిటిసి అంజయ్య, మాజీ ఎంపిటిసి సమ్మయ్య, మాజీ సర్పంచ్ సాలె క్రిష్ణ, మహేందర్ దొర, తుమ్మలి రాజు తదితరులు పాల్గొన్నారు.

## 'గ్రూప్స్' ఉద్యోగాల కొరకు ఉచిత స్పెషల్ ఫౌండేషన్ కోర్స్

### జిల్లా షెడ్యూల్డ్ కులాల అభివృద్ధి అధికారి యన్. మల్లేశం



వికారాబాద్ జిల్లా ప్రతినిది, మేజర్న్యూస్ (ఏప్రిల్ 05): జిల్లా ఎస్.సి. నిరుద్యోగ యువతీ, యువకులకు గ్రూప్స్ కొరకు ఉచిత కోచింగ్ ఇవ్వబడుతుందని వికారా బాద్ జిల్లా షెడ్యూల్డ్ కులాల అభివృద్ధి అధికారి యన్. మల్లేశం ఒక ప్రకటనలో తెలిపారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం త్వరలో నిర్వహించ బడుతున్న వివిధ ఉద్యోగాల నియామక ప్రక్రియలో లో భాగంగా షెడ్యూల్డ్ కులాల అభివృద్ధి శాఖ వికారాబాద్ జిల్లా వారి ఆధ్వర్యంలో డిగ్రీ, మరియు పిజీ. కోర్సులు పూర్తి చేసిన 100 మంది ఎస్.సి. నిరుద్యోగ యువతీ యువకులకు గ్రూప్స్ కొరకు ఉచిత కోచింగ్ మూడు నెలల పాటు శిక్షణ ఇవ్వబడుతుందని జిల్లా షెడ్యూల్డ్ కులాల అభివృద్ధి అధికారి యన్. మల్లేశం శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు.

కోచింగ్ ను నిష్ణాతులైన అధ్యాపకులచే ప్రశాంతమైన వాతావరణంలో నిర్వహించబడుతుందని తెలిపారు. కోచింగ్ సమయంలో వారికి హాస్టల్ వసతి, మరియు భోజన సదుపాయంతో పాటు అవసరమైన స్టడీ మెటీరియల్ అందచేయబడును. ఏదేని పూర్తి వివరాలకు 7013200133 ఫోన్ నెంబర్ ని సంప్రదించగలరని తెలిపారు.

## ప్రజా సంఘాల ఆధ్వర్యంలో బార్ అసోసియేషన్ అధ్యక్ష, కార్యదర్శులకు సన్మానం



బార్ అసోసియేషన్ అధ్యక్ష, కార్యదర్శి, స్పోర్ట్స్ ఆథారిటీ కార్యదర్శిని సన్మానిస్తున్న ప్రజా సంఘాల నాయకులు

కొడంగల్, మేజర్ న్యూస్ (ఏప్రిల్ 5):

ప్రజా సంఘాల ఆధ్వర్యంలో కొడంగల్ బార్ అసోసియేషన్ అధ్యక్షుడు బి.వెంకటయ్య, జాయింట్ సెక్రటరీ యం.కృష్ణంరాజు, స్పోర్ట్స్ ఆథారిటీ కార్యదర్శి కె.రాములును సన్మానించారు. శుక్రవారం కొడంగల్లో ప్రజా సంఘాల నాయకులు వారిని పూలమాలలు, శాలువాలతో సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో అంబేద్కర్ యువజన సంఘం తాలూకా అధ్యక్షుడు యు.రమేశ్బాబు, తెలంగాణ ఉద్యమకారుల ఐక్యవేదిక జిల్లా అధ్యక్షుడు ఎరన్పల్లి శ్రీనివాస్, కవి, గాయకుడు మాసాని వెంకటయ్య, బీసీ సంఘం నాయకులు భీమరాజ్, అంబేద్కర్ సంఘం పట్టణ అధ్యక్షుడు శేఖర్, ప్రవీణ్, సింగ్ బలరాం, ఎమ్మార్పీస్ జిల్లా ఉపాధ్యక్షుడు మల్లప్ప, కొత్తూర్ అంబేద్కర్ సంఘం అధ్యక్షుడు లక్ష్మణ్, యేసు, చౌదర్పల్లి వెంకట్ తదితరులు పాల్గొన్నారు.

# వివాహ వేడుకల్లో పాల్గొన్న ప్రముఖులు



బషీరాబాద్ మేజర్ న్యూస్ (ఏప్రిల్ 05)బషీరాబాద్ మండల కేంద్రానికి చెందిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు సిద్ధార్థ మదిని వివాహ వేడుకల్లో స్టేట్ ఫైనాన్స్ కమిషన్ మెంబర్ రమేష్ మహారాజ్, తాండూరు నియోజకవర్గ శాసనసభ్యులు బుయ్యని మనోహర్ రెడ్డి, మాజీ ఎమ్మెల్యే నారాయణరావు తనయుడు రోహిత్ మహారాజ్, పిఎసిఎస్ వైస్ చైర్మన్ అజయ్ ప్రసాద్, జడ్పిటిసి శ్రీనివాస్ రెడ్డి, ధారాసింగ్, మాజీ జెడ్పిటిసి రాకేష్ మహారాజ్, కౌన్సిలర్ ప్రభాకర్ గౌడ్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు రాజన్న, సాయిలు గౌడ్, జగన్నాథ్ కులకర్ణి, గ్రామస్తు లు పాల్గొని నూతన వధూవరులను ఆశీర్వదించారు. అంగరంగ వైభవంగా జరిగిన సిద్ధార్థ, మానస పెండ్లి వేడుకలు చూపరులకు ఎంతగానో ఆకట్టుకుంది.

## బాబు జగ్జీవన్ రామ్‌కు భారతరత్న ఇవ్వాలి

★తూర్పాటి యాదగిరి ఎస్సీ మోర్చా కార్యదర్శి, ఉపాధ్యక్షులు దాసరి మల్లికార్జున్



బాలాపూర్ మేజర్ న్యూస్( ఏప్రిల్ 05): ఒకవైపు దేశ స్వతంత్రం కోసం పోరాడుతూనే మరోవైపు సామాజిక సమానత్వం కోసం అణగారిన వర్గాల హక్కుల కోసం అలుపెరుగని సమరం సాగించిన రాజకీయ సామాజిక విప్లవ యోధుడు బాబు జగ్జీవన్ రావు అని ఎస్సీ మోర్చ్ ప్రధాన కార్యదర్శి తూర్పాటి యాదగిరి ఉపాధ్యక్షులు దాసరి మల్లికార్జున్ అన్నారు. జాతి జనులను విద్యావంతులుగా ఆత్మ అభిమానులుగా చేయాలన్నది ఆయన లక్ష్యమని అలాంటి వ్యక్తికి భారతరత్న ఇచ్చి గౌరవించాలని ఎస్సీ మోర్చా ప్రధాన కార్యదర్శి తూర్పాటి యాదగిరి ఉపాధ్యక్షులు దాసరి మల్లికార్జున్ కోరారు. శుక్రవారం నాడు మీర్పేట్ మునిసిపల్ కార్పొరేషన్ పరిధిలోని భారతీయ జనతా పార్టీ ఎస్సీ మోర్చా అధ్యక్షులు జె.డి కుమార్ ఆధ్వర్యంలో మున్సిపల్ కార్యాలయం వద్ద జరిగినతి వేడుకల్లో వారు పాల్గొని మాట్లాడారు..... డాక్టర్ బాబు జగ్జీవన్ రావులో రాజకీయ సామాజిక విప్లవలు యువత స్ఫూర్తితో తీసుకొని తనవారికి చేయాలని ఆరాటం పోరాటం ఇప్పుడు ఉన్న దళిత ఎమ్మెల్యేలు అలవర్చుకోవాలని దళితుల హక్కులను రాజ్యాంగంలో అంబేద్కర్ పొందుపరిస్తే వాటిని చట్ట రూపంలో అమలు చేయడానికి జగ్జీవన్ రామ్ చేసిన కృషి ఎప్పటికీ మరిచిపోలేనిదని అవమానాలు ఆటంకాలు విజయాలుగా మలుచుకున్న నిజమైన దేశ నాయకుడు జగ్జీవన్ రామ్ అనీ కొనియాడారు. అందుకే ఆయన భవిష్యత్తు తరాలకు నేటి యువతకు ఆదర్శవంతుడు అని అన్నారు. ప్రజాసేవకేతర జీవితాన్ని అంకితం చేసిన ఆయన 1986 జూలై ఆరు నాడు కన్నుమూశారని, ఆయన జన్మదినోత్సవాన్ని ప్రభుత్వం అధికారికంగా సమతా దినోత్సవం గా జరుపుతోందని దేశం కోసం స్వతంత్ర ఉద్యమంలో పాల్గొనడమే కాకుండా సాంఘిక సమానత్వం కోసం అణగారిన వర్గాల కోసం చివరి శ్వాస వరకు కృషి చేసిన బాబు జగ్జీవన్ రావు భారతరత్న ఇచ్చి గౌరవించాలని కోరారు. ఈ కార్యక్రమంలో మీర్పేట్ భారతీయ జనతా పార్టీ ప్రధాన కార్యదర్శిలు, రాష్ట్ర నాయకులు జిల్లా నాయకులు, గౌరవ కార్పొరేటర్లు, భారతీయ జనతా పార్టీ మీర్పేట్ మున్సిపల్ కార్పొరేషన్ నాయకులు కార్యకర్తలు వివిధ మోర్చా నాయకులు పాల్గొని ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

## జగ్జీవన్‌రామ్‌కు నివాళులర్పించి బీజేఎంసీ కో ఆప్షన్ సభ్యుడు మాలకీ రత్నం



గండిపేట్, మేజర్‌న్యూస్ (ఏప్రిల్ 05) : బాబు జగ్జీవన్‌రామ్‌ను యువత ఆదర్శంగా తీసుకోవాలని బండ్లగూడ జాగీర్ మున్సిపల్ కార్పొరేషన్ కో ఆప్షన్ సభ్యుడు మాలకీ రత్నం అన్నారు. శుక్రవారం జగ్జీవన్‌రామ్ 117 వ జయంతిని పురస్కరించుకొని విలేజ్ అధ్యక్షులు రాజు, బీజేఆర్ యూత్ ఆధ్వర్యంలో జగ్జీవన్‌రామ్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. జగ్జీవన్‌రామ్ ఉప ప్రధానిగా, 40 ఏళ్ల పాటు పార్లమెంట్‌లో సమాజంలో అసమానలతపై గళం విప్పిన గొప్ప నాయకుడని కొనియాడారు. ఈ కార్యక్రమంలో యూత్ ప్రెసిడెంట్ మల్లేష్, ఎస్సీ సెల్ ప్రెసిడెంట్ సత్తయ్య, కార్పొరేటర్ అభ్యర్థి రాజు, రామరాజు, ప్రవీణ్‌కుమార్, బీజేఆర్ కార్యదర్శి జైరాజ్, గౌస్‌బేగ్, అన్వర్ బేగ్, ప్రణీత్ రాజ్, మనోజ్, ఇనాయత్‌బేగ్, సామ్యూల్, దిన్ను, ప్రభాకర్, ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా బాబుజగ్జీవన్ రామ్ జయంతి వేడుకలు

### వివిధ సంఘాలు, రాజకీయనాయకుల ఆధ్వర్యంలో జయంతి వేడుకలు



కందుకూరు, మేజర్‌న్యూస్ (ఏప్రిల్ 05): సమాజంలో అణగారిని వర్గాల సంక్షేమం కోసం, అలుపెరుగని కృషి చేసిన మహనీయులు, సంఘసంస్కర్త, స్వాతంత్ర్య సమరయోదులు, భారత మాజీ ఉపప్రధాని స్వర్గీయ డాక్టర్ జగ్జీవన్ రామ్ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. శుక్రవారం జగ్జీవన్ రామ్ 116 వ జయంతి పుర స్కరించుకుని కందుకూరు మండల కేంద్రంతో పాటు, వివిధ గ్రామలలో వివిధ సంఘాలు, రాజకీయ నాయకులు .జగ్జీవన్‌రామ్ విగ్రహానికి పూలమాలలు వేసి జయంతిని జరుపుకున్నారు. మండల కేంద్రంలో జగ్జీవన్ రామ్ జయంతిని పురస్కరించకుని మాజీ జడ్పీఫ్లోర్ లీడర్ ఏనుగు జంగారెడ్డి,.జంగారెడ్డి, కాంగ్రెస్ పార్టీ మండల కోఆర్డినేటర్ ఎండి అఫ్జల్ బేగ్ నాయకులు కలిసి జగ్జీవన్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా జయంతి కార్యక్రమంలో మాజీ సర్పంచ్ ఏనుగు శ్రావణి, మహిళా అధ్యక్షురాలు ప్రశాంతి పాండురంగారెడ్డి, నాయకులు డిల్లీ శ్రీధర్, ఎగ్గిడి జగదీష్, సౌడపు వెంకటేష్ గౌడ్, గుంద్ర సుధాకర్‌రెడ్డి,వి.నారాయణ, కందూరి యుగేందర్ గౌడ్, వరికుప్పల బాబు, ఎన్.సురేందర్,ఐనవోలు శ్రీకాంత్‌రెడ్డి, బి.దేవేందర్‌రెడ్డి, ప్రభాకర్, శేర్, పాపగల్ల రివందర్, వసంత్, సురేందర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

★సాయిరెడ్డిగూడ, మండల కేంద్రంలో జగ్జీవన్ రామ్ విగ్రహానికి పూలమాలలు





వేసి నివాళ్ళర్పించారు. కార్యక్రమంలో ఎంర్‌పీఎస్ జిల్లా ఉపాధ్యక్షుడు కంద పెద్ద నర్సింహ, గుయ్యని సామయ్య, గోల్కొండ కృష్ణ,చెన్నకేశవులు, గాదే కుమార్, తదితరులు పాల్గొన్నారు. ★ఎంఆర్‌పీఎస్ రాష్ట్ర నాయకులు కరుణాకర్ జగ్జీవన్ రామ్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళ్ళర్పించారు. కార్యక్రమంలో మాజీ జడ్పీటీసీ పెద్ద రామయ్య పాల్గొన్నారు.

## భారతీయ జనాతా యువమోర్చా రాష్ట్ర కోశాధికారిగా నీలకంఠం పాండు



తలకొండపల్లి, మేజర్‌న్యూస్ (ఏప్రిల్ 05) : మండల కేంద్రానికి చెందిన నీలకంఠం పాండు ఒక సామాన్య కుటుంబంలో పుట్టి అనేక సంవత్సరాలుగా ఏబీవీపీలో పనిచేస్తు విద్యార్థి సమస్యల పై పోరాడి, తెలంగాణ ఉద్యమంలో కీలకపాత్ర పోషించాడు. యూనివర్సిటీలో చదవుకుంటు అనేక సమస్యలపై ఉద్యమించి అంచెలంచెలుగా ఎదిగి యువమోర్చ రాష్ట్ర కమిటీలో చోటు దక్కించుకున్న నీలకంఠ పాండు పార్టీ కోసం వివిధ అంశాలపై పోరాడి అనేక కేసుల్లో జైలు జీవితం కూడా గడిపిన పాండును గుర్తించిన పార్టీ నాయకులు యానకు బారతీయ జనతా యువమోర్చా రాష్ట్ర కోశాధికారిగి నియమిస్తు నయమాక పత్రం అందజేయడం ఎంతో సంతోషదాయకం. ఈసందర్భంగా పాండు మాట్లాడుతూ నాపై నమ్మకంతో బారతీయ జనతా యువమోర్చా బిజెవైఎం రాష్ట్ర కోశాధికారిగా తనను నియమించినందుకు బిజెపి రాష్ట్ర అధ్యక్షుడు కిషన్ రెడ్డికి, జాతీయ బిసి కమిషన్ మాజీ సభ్యులు ఆచారికి, యువమోర్చా రాష్ట్ర అధ్యక్షులు మహేందర్‌కి, జిల్లా అధ్యక్షుడు బొక్క నర్సింహా రెడ్డికి, తన ఎన్నికకు ప్రత్యక్షంగా, పరోక్షంగా సహకరించినా అందరికి హృదయ పూర్వక ధన్యవాదాలు తెలియజేశారు. రాబోయే రోజుల్లో పార్టీని పటిష్టం చేసేందుకు నావంతు కృషి చేస్తానని పాండు తెలిపారు.

## ఘనంగా బాబు జగ్జీవన్ రామ్ జయంతి



మణికొండ, మేజర్ న్యూస్ (ఏప్రిల్ 05)ః డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్ 117 జయంతిని పురస్కరించుకొని మణికొండ మున్సిపల్‌లోని డప్పు అర్జున్, కొడిచెర్ల చిరంజీవి ఆద్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా మణికొండ మున్సిపల్ చైర్మన్ కస్తూరి నరేందర్, వైస్ చైర్మన్ నరేందర్‌రెడ్డి పాల్గొని ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ జగ్జీరామ్ చేసిన సేవలను గుర్తుచేసుకున్నారు. ఈ కార్యక్రమంలో మణికొండ మున్సిపల్ బిఆర్‌ఎస్ ఫ్లోర్ లీడర్ రామక్రిష్ణారెడ్డి, పురుషోత్తం, నాయకులు వై.నరేష్, సంఘం కిరణ్ కుమార్, సాయిరెడ్డి, రాజ్‌నాథ్, శ్రీనివాస్‌గౌడ్, శ్రీరాములు, రాఘవరెడ్డి, మాయని శివ, కాలనీవాసులు పాల్గొన్నారు.

## మంత్రి సీతక్కను కలిసిన పెద్దబావి సుదర్శన్ రెడ్డి దంపతులు



బాలాపూర్ మేజర్ న్యూస్( ఏప్రిల్ 05): బడంగ్పేట్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని బడంగ్పేట్ మేయర్ బాలాపూర్ నివాసంలో పంచాయతీరాజ్ శాఖ రూరల్ డెవలప్మెంట్ సంక్షేమ శాఖ మంత్రి ధనసరి సీతక్కను బడంగ్పేట్ మున్సిపల్ కార్పొరేషన్ 21 డివిజన్ కార్పొరేటర్ పెద్ద బావి సుదర్శన్ రెడ్డి దంపతులు మర్యాదపూర్వకంగా కలుసుకున్నారు. ఈ సందర్భంగా వారు మంత్రి సీతక్కను ఘనంగా శాలువాతో సన్మానించారు.

## జగ్జీవన్‌రామ్‌కు నివాళులర్పించిన పూలపల్లి కృష్ణారెడ్డి



గండిపేట్, మేజర్‌న్యూస్ (ఏప్రిల్ 05) : బాబు జగ్జీవన్‌రామ్‌ను ఆదర్శంగా తీసుకోవాలని బండ్లగూడ జాగీర్ మున్సిపల్ కార్పొరేషన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పూలపల్లి కృష్ణారెడ్డి, భారతరత్న డాక్టర్ బీఆర్ అంబేద్కర్ సేవ సంఘం సభ్యులు తలారి ప్రేమ్‌కుమార్‌లు అన్నారు. శుక్రవారం జగ్జీవన్‌రామ్ జయంతిని పురస్కరించుకొని బండ్లగూడ జాగీర్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని బండ్లగూడ సర్కిల్లో అంబేద్కర్ విగ్రహం వద్ద జగ్జీవన్‌రామ్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. జగ్జీవన్‌రామ్ దేశ ప్రధానిగా ఎన్నో విశిష్ట సేవలు అందించారన్నారు. ప్రతి ఒక్కరూ జగ్జీవన్‌రామ్ స్ఫూర్తిని నింపుకొని పని చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో సంఘం సభ్యులు భోగాల శ్రీనివాస్, కొరివి గణేష్, అంకం గోపాల్, దనగట్ల అరుణ్‌కుమార్, తలారి రమేష్, గోనె నరేందర్, మదర్‌వలి, కాంగ్రెస్ పార్టీ నాయకులు రాంప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

# యువత క్రీడల వైపు ఆసక్తి చూపాలి

● బాక్స్ క్రికెట్ గ్రౌండ్ ప్రారంభించిన తోటకూర వజ్రేష్ యాదవ్



బాక్స్ క్రికెట్ గ్రౌండ్ను ప్రారంభిస్తున్న వజ్రేష్ యాదవ్.

మేడిపల్లి మేజర్ న్యూస్ (ఎప్రిల్ 05):
ఏప్రిల్ 5క్రీడల్లో అత్యంత ఆధరణ కలిగిన క్రికెట్ ఆటలో యువత రాణించి జాతీయ, అంతర్జాతీయ జట్టు లో స్థానం సంపాదించాలని టీపీసీసీ ఉపాధ్యక్షుడు తోటకూర వజ్రేష్ యాదవ్ అన్నారు.పీర్జాదిగూడ మున్సిపల్ కార్పొరేషన్ 3వ డివిజన్ పరిధిలో ఏర్పాటు చేసిన ఆర్ఆర్ఆర్ బాక్స్ క్రికెట్ గ్రౌండ్ ను శుక్రవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ క్రికెట్ ఆటకు మన దేశం ఎంతో ఆధరణ ఉందని, యువత చక్కని శిక్షణ పొంది రాణించాలని సూచించారు. క్రికెట్ గ్రౌండ్ను పోలి ఉండే బాక్స్ క్రికెట్ గ్రౌండ్ నగర ప్రాంతంలో అనుకూలమైనదనన్నారు. పీర్జాదిగూడ ఔత్సాహిక క్రికెటర్లకు ఎంతో యోగకరమన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ పీర్జాదిగూడ కార్పొరేషన్ కాంగ్రెస్ అధ్యక్షుడు తుంగతుర్తి రవి. నాయకులు పాలడుగు అమరేందర్ రెడ్డి,పన్నాల శ్రీనివాస్ రెడ్డి, ఎన్ ఎన్ కే దుర్గ, మణిరామ్ నాయక్. ఉదయ్ రాజ్ గౌడ్, బద్దం సాయిరాం రెడ్డి, జలగం శరత్ గౌడ్, మహేశ్వరప్ప, అమర్. కృష్ణ, విఠల్. అంజమ్మ, క్రికెట్ గ్రౌండ్ నిర్వాహకులు బీఎస్ రెడ్డి, కార్తీక్, రాకేష్,మహేందర్ రెడ్డి.తదితరులు ఉన్నారు.

# బాబు జగ్జీవన్ రామ్ జయంతి

## వేడుకల్లో పాల్గొన్న జిల్లా కలెక్టర్, జిల్లా ఎస్పి



విగ్రహానికి పూలమాల వేస్తున్న దృశ్యం

వికారాబాద్జిల్లా ప్రతినిది, మేజర్న్యూస్ (ఎప్రిల్ 05): వికారాబాద్ జిల్లా బిజెఆర్ చౌరస్తా నందు ఉన్న బాబు జగ్జీవన్ రామ్ 117వ జయంతి సందర్భంగా ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించిన జిల్లా కలెక్టర్ సి. నారాయణ రెడ్డి, జిల్లా ఎస్. కోటి రెడ్డి. ఈ కార్యక్రమంలో జిల్లా ఎస్సీ కార్పొరేషన్ మల్లేశం, బి.సి కార్పొరేషన్ ఉపేందర్, బాబు మోజెస్, శిశు సంక్షేమ అధికారి పద్మ జ్యోతి తదితరులు పాల్గొన్నారు.

# డా. బాబు జగ్జీవన్ రామ్ జయంతి వేడుకల్లో పాల్గొన్న పి.ఆనంద్



వికారాబాద్, మేజర్ న్యూస్ (ఎప్రిల్ 05): మహాజన సోషలిస్టు పార్టీ వికారాబాద్ జిల్లా అధ్యక్షులు పి ఆనంద్ మాదిగ ఆధ్వర్యంలో డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్ 126వ జయంతి సందర్భంగా పట్టణంలోని ఆయన విగ్రహానికి పూలమాలవేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో మాదిగ ఎంప్లాయిస్ ఫెడరేషన్ నాయకులు పెల్లి కండ్ల నర్సింలు, ఎస్ నరసింహులు, అజయ్, ఆనందం, ఎమ్మార్పీఎస్ నాయకులు మెతుకు నరసింహులు, దళిత సంఘాల నాయకులు వెంకట్, విశాల్, యేసు రత్నం, తదితరులు పాల్గొన్నారు.

# పుట్టు పంచెలు కార్యక్రమానికి హాజరైన స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్



వేడుకల్లో పాల్గొన్న స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్

వికారాబాద్జిల్లా ప్రతినధి, మేజర్న్యూస్ (ఎప్రిల్ 05):
వికారాబాద్ జిల్లా కేంద్రంలోని సత్య భారతి ఫంక్షన్ హాల్ లో గంగారంకు చెందిన శ్రీకాంత్, స్వప్న దంపతుల కుమారులు రక్షిత్, సాత్విక్ ల పుట్టు పంచెల కార్యక్రమానికి రాష్ట్ర అసెంబ్లీ స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ హాజరయ్యారు. ఈ సందర్భంగా స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ చిన్నారులను ఆశీర్వదించారు. ఈ కార్యక్రమం లో టిపిసిసి నాయకుడు రఘుపతి రెడ్డి, టియుడబ్ల్యూజె ఐజెయు జిల్లా ప్రధాన కార్యదర్శి కొత్తపల్లి శ్రీధర్, నాయకులు పోకల్కార్ బాబులాల్, రాజు, రవి, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# ఉప్పల్ స్టేడియం వద్ద యువతకు ఓటు హక్కుపై అవగాహణ



మేడ్చల్ జిల్లా ప్రతినిధి, మేజర్ న్యూస్ (ఏప్రిల్ 05): ఎన్నికల కమిషన్ ఆదేశాల మేరకు మేడ్చల్ - మల్కాజిగిరి జిల్లా పరిధిలోని ఉప్పల్ స్టేడియంలో, ఐపీఎల్ క్రికెట్ మ్యాచ్ వీక్షించేందుకు విచ్చేసిన యువతి, యువకులకు ఓటు హక్కు వినియోగం పై జిల్లా స్వీప్ అధికారులు అవగాహన కల్పించారు. ఓటు ప్రాధాన్యతను తెలియజేప్పి, ప్రజల్లో చైతన్య తీసుకు వచ్చి, జిల్లాలో పోలింగ్ శాతాన్ని పెంచడానికి స్వీప్ చేపడుతున్న ప్రచార కార్యక్రమాలలో భాగంగా ఈ అవగాహణ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు జిల్లా స్వీప్ నోడల్ అధికారి సాంబశివరావు పేర్కొన్నారు.



# ఘనంగా బాబు జగ్జీవన్ రావ్ జయంతి వేడుకలు



నివాళులర్పిస్తున్న నాయకులు

కుల్కచర్ల రూరల్, మేజర్ న్యూస్ (ఏప్రిల్ 05):
భారత మాజీ ఉప ప్రధాని బాబు జగ్జీవన్ రావు జయంతి వేడుకలు మండల కేంద్రంలోని దళిత యువశక్తి యువజన సంఘం మండల దళిత యువశక్తి యువజన సంఘం అధ్యక్షులు కర్రె భరత్ కుమార్, ప్రధాన కార్యదర్శి గౌరవ గుండుమల్ల నర్సింలు ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం ఆయన చేసిన సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో డిసిసి ఉపాధ్యక్షులు బొలసాని భీంరెడ్డి, నాయకులు గోవర్ధన్ రెడ్డి, మాజీ సర్పంచ్ వెంకటయ్య, మాజీ ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షులు వెంకట్రాములు, సంఘం సభ్యులు ఎల్లయ్య, శ్రీనివాస్, మొగులయ్య, వెంకటయ్య, నరసింహులు, నరసింహులు, బాబు, బిచ్చయ్య, భీమ్ సేన్, శ్రీనివాస్, యాదయ్య, నర్సింలు, కొత్తపల్లి అంజి, బాలు, భాను, మురళి, తదితరులు పాల్గొన్నారు.

# కూలీలకు ఓఆర్ఎస్ ప్యాకెట్లు అందుచేత



ఓఆర్ఎస్ ప్యాకెట్లు పంపిణీ చేస్తున్న వైద్యసిబ్బంది

కుల్కచర్ల రూరల్, మేజర్ న్యూస్ (ఏప్రిల్ 05): వేసవితాపాన్ని తగ్గించుకునేందుకు కూలీలు ఓఆర్ఎస్ ప్యాకెట్లు నీటిలో కలుపుకొని త్రాగాలని వైద్యురాలు మాధురి, కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్ చంద్రప్రకాష్ పేర్కొన్నారు. శుక్రవారం కుల్కచర్ల మండల కేంద్రంలో కూలీలకు ఓఆర్ఎస్ ప్యాకెట్లను అందించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... గ్రామాల్లో ఉపాధిహామి పనులు నిర్వహించే వారికి ఆశ కార్యకర్తలు, వైద్య సిబ్బంది ఆధ్వర్యంలో ఓఆర్ఎస్ ప్యాకెట్లను అందించడం. జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో స్వరూప, పద్మ, యాదమ్మ, సత్యమ్మ, అంబుబాయి, బాలమణి, సునిత, స్వరూప, లావణ్య, జయమ్మ, పుష్ప, మంజుల, రాధ, అంజమ్మ, నిర్మల తదితరులు పాల్గొన్నారు.



తెలంగాణ రాష్ట్ర భారతీయ జనతా యువ మోర్చా అధికార ప్రతినిధి గా నియమితులైన ఢిల్లీ పబ్లిక్ స్కూల్ అధినేత మల్కా యశశ్వి ని నాగారం మున్సిపల్ భాజాపా నాయకులు అక్కాల సురేష్ బృందం శుక్రవారం మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ కార్యక్రమంలో నాయకులు రాకేష్ గౌడ్, భాను ప్రకాష్ గౌడ్, నోముల శివ చరణ్, మహేందర్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు..... కీసర,మేజర్ న్యూస్:

# ఆదర్శప్రాయుడు బాబు జగ్జీవన్ రామ్

### పీర్జాదిగూడ కార్పొరేషన్ మేయర్ జక్క వెంకట్ రెడ్డి




బీఆర్ఎస్ కార్యాలయంలో నివాళులర్పిస్తున్న మేయర్, కార్పొరేటర్లు.

మేడిపల్లి మేజర్ న్యూస్ (ఏప్రిల్ 05): అన్నగారినవర్గాల ఆదర్శప్రాయుడు, స్వాతంత్ర్య సమరయోధుడు, సంఘ సంస్కర్త బాబు జగ్జీవన్ రామ్ జీవితం బావి తరాలకు స్పూర్తిదాయకమని పీర్జాదిగూడ నగర మేయర్ జక్క వెంకట్ రెడ్డి అన్నారు. భారత మాజీ ఉప ప్రధాని డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్ జయంతి సందర్భంగా శుక్రవారం మేడిపల్లిలోని బీఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా మేయర్ జక్కా వెంకట్ రెడ్డి మాట్లాడుతూ దేశ రాజకీయ చరిత్రలో బాబు జగ్జీవన్ రామ్ చిర స్థాయిగా నిలిచి ఉండే గొప్ప దార్శనికుడని కొనియాడారు. దళితులు. వెనుకబడిన తరగతులు. అణచివేతకు గురైన వర్గాల ఉన్నతి, హక్కుల సాధన కోసం నిరంతరం పోరాటాలు, కార్మిక ఉద్యమాలను నడిపారని గుర్తు చేశారు. కార్మిక శాఖ మంత్రిగా పని చేసిన ఆయన కార్మికుల పక్షపాతిగా వారి సంక్షేమం, ఉన్నతికి ఎన్నో బాటలు వేశారని అన్నారు. దళిత సమాజాభివృద్ధికి ఆయన చేసిన సేవలు గొప్పవని,ఆయన దేశానికి చేసిన సేవలను మేయర్ స్మరించుకున్నారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్లు కౌడె పోచయ్య. ఎంపల్ల అనంత రెడ్డి. దొంతిరి హరిశంకర్, బీఆర్ఎస్ మహిళా నాయకురాలు నిర్మల, నాయకులు మనోరంజన్ రెడ్డి. లేతకుల రఘుపతి రెడ్డి, మల్లం వెంకటేష్ నర్సిరెడ్డి. నర్సిం హా. ప్రశాంత్ కుమార్, బుల్లెట్ శంకర్. సావిత్రి తదితరులు పాల్గొన్నారు.

# ఆశీర్వదించి ఎంపీగా గెలిపించండి

★ ప్రజా ఆశీర్వాద యాత్రలో

### చేవెళ్ల బిజెపి ఎంపీ అభ్యర్థి కొండ విశ్వేశ్వర్ రెడ్డి

కోటపల్లి మేజర్ న్యూస్ (ఏప్రిల్ 05): అబద్ధపు మాటలు చెప్పి టిఆర్ఎస్, కాంగ్రెస్ పార్టీలు గ్రామాలను అభివృద్ధి చేయకుండా సమస్యల వలయంలో పడేశారని, గత పది సంవత్సరాల నుండి గ్రామాలలో జరిగిన అభివృద్ధి కేంద్రం నుంచి విడుదలైన నిధులతోనే చేశారని చేవెళ్ల బిజెపి ఎంపీ అభ్యర్థి కొండ విశ్వేశ్వర్ రెడ్డి అన్నారు. శుక్రవారం ప్రజా ఆశీర్వాద యాత్రలో భాగంగా కోటపల్లి మండలంలో ని అన్నా సాగర్, రామపూర్, మోత్కుపల్లి, బార్వాద్, ఎన్నారం గ్రామాలలో పర్యటించి ప్రజలను పలకరించారు. గ్రామాలలో జరిగిన అభివృద్ధి కేంద్రం చేస్తుంటే అభివృద్ధి చేయని రాష్ట్ర ప్రభుత్వ నాయకులు బదులాం చేస్తున్నారని, గత పది సంవత్సరాల నుండి గ్రామాలలో జరిగిన అభివృద్ధి కేంద్రం నుండి వచ్చిన నిధులతోటే అని బిజెపి కార్యకర్తలు గ్రామస్థాయిలో ప్రజలకు చెప్పాల్సిన బాధ్యత ఉందని అన్నారు. సమయానికి రైతులకు పిఎం కిసాన్, ఉచిత బియ్యం, గ్రామీణ ప్రాంతాల్లో రోడ్లు, ఉజ్వల గ్యాస్, కరోనా వ్యాక్సిన్, రైల్వే లైన్స్, రోడ్లు, ఐఐటి కళాశాలలు, గ్రామాలలో మరుగుదొడ్లు, డంపింగ్ యార్డ్, పల్లె ప్రకృతి వనాలు చేసిన ఘనత బిజెపికి దక్కిందన్నారు. గ్రామాలలో అభివృద్ధి చేసిన వారు ఎవరో ప్రజలకు నేడు తెలుసునని, ఇకముందు అబద్ధాలు మాట్లాడే పార్టీలకు ఓట్లు వేసి వృధా అని ప్రజలు డిసైడ్ అయ్యారని గుర్తు చేశారు. మూడోసారి కేంద్రంలో



ప్రజా ఆశీర్వాద సభలో మాట్లాడుతున్న చేవెళ్ల ఎంపీ అభ్యర్థి కొండా విశ్వేశ్వర్ రెడ్డి

ప్రధాన మంత్రిగా నరేంద్ర మోడీ పట్టాభిషేకం చేయబోతున్నారని, చేవెళ్ల ఎంపీగా నన్ను భారీ మెజారిటీతో ఆశీర్వదించి గెలిపించాలని కోరారు. ఈ ప్రజా ఆశీర్వాద యాత్రలో బిజెపి జిల్లా అధ్యక్షులు మాధవరెడ్డి, మహిళా మోర్చా అధ్యక్షురాలు శిరీష, బీజేవైఎం అధ్యక్షులు చిట్యాల సాయి చరణ్ రెడ్డి, జిల్లా కార్యదర్శి కృష్ణ ముదిరాజ్, తాండూర్ సీనియర్ నాయకులు యు రమేష్ కుమార్, బంటారం భద్రేశ్వర్, మండల పార్టీ అధ్యక్షులు కృష్ణ యాదవ్, ప్రధాన కార్యదర్శి చాకలి జగదీశ్వర్, సీనియర్ నాయకులు రావిరాల రవి, మహేందర్ దొర, శివకుమార్, బాలరాజ్ పార్టీ కార్యకర్తలు, మహిళలు ఉత్సాహంగా పాల్గొన్నారు.

## ఘనంగా బాబు జగ్జీవన్ రామ్ జయంతి



మేడిపల్లి మేజర్ న్యూస్ (ఏప్రిల్ 05): బాబు జగ్జీవన్ రామ్ జయంతి ని పురస్కరించుకొని ఉప్పల్ బస్ డిపో దగ్గర శ్రీ చైతన్య హై స్కూల్లో జరిగిన కార్యక్రమానికి ముఖ్య అతిధిగా విశ్వహిందూ పరిషత్ అఖిలభారత సహ ఘటన కార్యదర్శి వినాయక రావు దేశ్ పాండే హాజరై వారి చిత్ర పటానికి పూల మాల వేసి నివాళులు అర్పించారు. అనంతరం వారు మాట్లాడుతూ... బాబు జగ్జీవన్ రామ్ చేసిన సేవా కార్యక్రమాలు అంటరానితనంపై ఆయన చేసిన పోరాటం, భారత ప్రభుత్వంలో అనేక శాఖలలో మంత్రిగా పనిచేసి ఆ శాఖలకే వన్నె తీసుకురావడం జరిగిందని తెలిపారు. అనగారిన వర్గాలకు అండగా నిలిచిన మహనీయుడని కొనియాడారు. అలాగే ఆయన విమానయాన శాఖలో ఒకేసారి 16 సంస్థలుగా ఉన్న వాటిని ఎయిర్ ఇండియా గా మార్చడానికి ఆయన ఎంతో కృషి చేశారని ఈ సందర్భంగా గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో విశ్వహిందూ పరిషత్ తెలంగాణ నరసింహమూర్తి, శాలివాహన పండరీనాథ్, ఉప్పల్ జిల్లా పరిషత్ అధ్యక్షుడు ముక్తా నాగ రమేష్ నాయుడు, తోడి ముక్తేశ్వర్ రెడ్డి,బోడుప్పల్ అధ్యక్షులు రమేష్ రెడ్డి ,మేడిపల్లి అధ్యక్షులు ప్రభాకర్ భజరంగ్ దళ్ అరవింద్ మాతృ శక్తి ఉషారాణి, హిందు వాహినిసంయోజక్ కృష్ణవేణి, భజన సంయోజక్ అరుణ,తదితరులు పాల్గొన్నారు.



## జనజాతర బహిరంగ సభకు నాయకులు, కార్యకర్తలు తరలిరావాలి

● కందుకూరు జడ్పీటీసీ బొక్క జంగారెడ్డి



రాజీవ్ గాంధీ సభా ప్రాంగణంలో జడ్పీటీసీ జంగారెడ్డి

కందుకూరు, మేజర్న్యూస్ (ఏప్రిల్ 05): మహేశ్వరం నియోజకవర్గం తుక్కుగూడలోకాంగ్రెస్ పార్టీ తలపెట్టిన జనజాతర బహిరంగ సభను విజయవంతం చేయాలని కందుకూరు జడ్పీటీసీ బొక్క జంగారెడ్డి పిలుపునిచ్చారు. శుక్రవారం రాజీవ్ గాంధీ సభా ప్రాంగణాన్ని పరిశీలించిన అనంతరం ఆయన మాట్లాడుతూ.... నేడు సాయంత్రం 5 గంటలకు తుక్కుగూడ బహిరంగ సభకు మండలంలోని నాయకులు, కార్యకర్తలు, కాంగ్రెస్ పార్టీ అభిమానులు భారీ సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. కార్యక్రమంలో నాయకులు డిల్లీ శ్రీధర్ ముదిరాజ్, యూత్ అధ్యక్షుడు నర్సింహ చారీ, మాజీ సర్పంచ్ ఆనేగొని దేవిపాండుగౌడ్, కంబాలపల్లి విష్ణు వర్ధన్రెడ్డి, మద్దుల శేఖర్రెడ్డి, సబావత్ రవినాయక్, సబావత్ సంతోష్, తల్లా వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

### పంచాయతీరాజ్ రూరల్ డెవలప్మెంట్ శిశు సంక్షేమ శాఖ

## మంత్రిని సన్మానించిన మేయర్ పారిజాత



బాలాపూర్ మేజర్ న్యూస్( ఏప్రిల్ 05): మంత్రి సీతక్కను శాలువాతో ఘనంగా సత్కరించిన బడంగ్పేట్ మేయర్ పారిజాత రెడ్డి. మహేశ్వరం నియోజకవర్గంలోని బడంగ్పేట్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని బాలాపూర్ గ్రామంలో తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ ప్రధాన కార్యదర్శి బడంగ్పేట్ మున్సిపల్ కార్పొరేషన్ మేయర్ చిగిరింత పారిజాత నర్సింహారెడ్డి నివాసానికి శుక్రవారం నాడు పంచాయతీరాజ్ రూరల్ డెవలప్మెంట్ శిశు సంక్షేమ శాఖ మంత్రి విచ్చేశారు. ఈ సందర్భంగా ఆమెను మేయర్ పారిజాత ఆమె భర్త నరసింహారెడ్డి శాలువాతో ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో సిపిఎన్ఆర్ చైర్మన్ దయాసాగర్ రెడ్డి,మహిళలు తదితరులు పాల్గొన్నారు.

## కౌన్సిలర్లు కాంగ్రెస్ చేరడం దివాలా కోరుతరానికి నిదర్శనం

### షర్ఫుద్దీన్ హమీద్



జల్ పల్లి, మేజర్ న్యూస్ (ఏప్రిల్05):జల్ పల్లి మున్సిపాలిటీ బిఆర్ఎస్ పార్టీ కౌన్సిలర్లు కాంగ్రెస్ పార్టీలో చేరడం వారి దివాలా కోరుతరానికి నిదర్శమని జల్ పల్లి మున్సిపాలిటీ బిఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ షర్ఫుద్దీన్ హమీద్, కౌన్సిలర్ ఫహమిద అఫ్జల్,బిఆర్ఎస్ పార్టీ జల్ పల్లి ఉపాధ్యక్షులు అంజద్ ఖాన్ బదర్,అబ్దుల్లా గాలిబ్, ప్రధాన కార్యదర్శి షాకేర్,అధికార ప్రతి అబ్దుల్ రౌఫ్ లు అన్నారు. శుక్రవారం సదత్ నగర్ లోని బిఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ.మహేశ్వరం ఎమ్మెల్యే పి.సబితాఇంద్ర రెడ్డి జల్ పల్లి మున్సిపాలిటీ అభివృద్ధి కోసం ప్రభుత్వంతో పోరాడి ప్రత్యేక నిధులు మంజూరు చేయించి, హైదరాబాద్ నగరంల అభివృద్ధి చేశారని అన్నారు. జల్ పల్లి మున్సిపాలిటి లో 200 కోట్లతో మున్సిపాలిటీలోని అన్ని వార్డులలో సీసీ రోడ్లు,భూగర్భ డ్రైనేజ్, పనులు చేయించారని, మెట్రో వాటర్ వర్క్స్ ఆధ్వర్యంలో 400 కోట్ల రూపాయలతో జల్ పల్లి మున్సిపాలిటీలో కృష్ణ మంచి నీటి పైప్ లైన్ మరియు వాటర్ ట్యాంక్ లు నిర్మించి ప్రజలకు కావలసినన్ని కృష్ణ నీటిని సరఫరా చేస్తున్నారన్నారు.జల్ పల్లి మున్సిపాలిటీలో మనఊరు మనబడి నిధుల నుంచి కొత్తపేట పాఠశాలకు, పహాడిషరీఫ్ పాఠశాల భవనాలు నిర్మిస్తూరన్నారు. మున్సిపాలిటీ ప్రజలకు వైద్యసేవలు కల్పించాలని పహాడి షరీఫ్, శ్రీరామ్ కాలనీ, వాదీ ఏ సాలెహిన్,కొత్తపేట లలో బస్తీ దావఖానాలు ఏర్పాటు చేశారన్నారు. జల్ పల్లికమాన్ నుంచి ఊరు వరకు, అంబేద్కర్ విగ్రహం నుంచి శ్రీరామ్ కాలనీ వరకు, పహాడి షరీఫ్ కమాన్ నుంచి మామిడిపల్లి రోడ్డు వరకు బీటీ రోడ్లు వేయించారన్నారు.14 కోట్ల రూపాయలతో నబీల్ కాలని నుంచి గుర్రం చెరువువరకు, బతుకమ్మ కుంట నుంచి గుర్రం చెరువు వరకు,ఎస్ఎన్ డీపి నిధుల నుంచి నాలా నిర్మించ రన్నారు. జల్ పల్లి కమాన్ వద్ద గల స్థలం లో పార్క్ వాకింగ్ ట్రాక్,ఓపెన్ జిమ్ ఏర్పాటు చేశారన్నారు. సబితా ఇంద్రారెడ్డి జల్ పల్లి మున్సిపాలిటీకి ప్రత్యేక నిధులతో అన్ని వార్డులలో అభివృద్ధి చేస్తే,కాంగ్రెస్ నాయకులు మాత్రం అభివృద్ధి జరగలేదు,అభివృద్ధి కోసం పార్టీ మారుతున్నామని ప్రకటిస్తున్నారని జల్ పల్లి మున్సిపాలిటి లో జరిగింది అభివృద్ధి కాదాఅని ప్రశ్నించారు.తమ స్వార్ధ ప్రయోజనాల కోసం పార్టీ మారిన నాయకులు అభివృద్ధి కోసం పార్టీలో చేరుతున్నామని ప్రకటించడం ప్రజలు గమనిస్తున్నారని, బిఆర్ఎస్ నుంచి కాంగ్రెస్లో పార్టీలు చేరిన నాయకులు వెంటనే సబితా ఇంద్రారెడ్డికి క్షమాపణలు చెప్పాలని డిమాండ్ చేశారు.

# చింతుల్లలో అంబేద్కర్ యువజన సంఘం నూతన కమిటీ ఏకగ్రీవం

- అధ్యక్షుడిగా సామర్తి జగన్.. ప్రధాన కార్యదర్శిగా మస్కు రవీందర్ - అంబేద్కర్ యువజన సంఘం ఆధ్వర్యంలో బాబు జగ్జీవన్ రావ్ ఘనంగా జయంతి వేడుకలు



యాచారం మేజర్ న్యూస్ ( ఏప్రిల్ 05): డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ యువజన సంఘం ఆధ్వర్యంలో బాబు జగ్జీవన్ రావ్ 116 వ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. శుక్రవారం అనంతరం వారు మాట్లాడుతూ... బడుగు బలహీన వర్గాలు నాయకుడిగా ఎదిగి ఈ దేశ తొలి ఉప ప్రధానమంత్రి వరకు ఎదిగిన వ్యక్తి అని ఆయన సేవలను కొనియాడారు. బడుగు బలహీన వర్గాలకు అండగా నిలిచి యువతను ఆదర్శంగా తీసుకోవాలని వారు మాట్లాడారు. ప్రతి ఒక్కరు చదువుకోవాలని.. రాజకీయాలలో . సామాజికంగా ఆర్థికంగా అందరం



ఎదగాలని ఆకాం క్షించారు.



అంబేద్కర్ యువజన సంఘం నూతన కమిటీని ఏకగ్రీవంగా ఎన్ను కున్నారు. గౌరవ అధ్య క్షులుగా సీని యర్ అడ్వకేట్ అరుణ్ కుమార్ గారు, నూతన అధ్యక్ష కార్యదర్శులుగా సామర్ధ జగన్ , మస్కు రవీందర్ . కోశాధికారిగా ఎన్ గోపాల్, సహాయ కార్యదర్శిగా మస్కు చరణ్ , జి మల్లేష్ , ఎండి అక్బర్ , ఎస్ సురేష్ , ఉపాధ్యక్షులుగా ఎస్ రాధాకృాఎష్ణ , ఏం భగత్ , ఎం అనిల్ , ఎన్ వంశీవీరితోపాటు కమిటీ సభ్యులుగా 20 మందితో కమిటీని ఎన్నుకున్నారు . ఈ కార్యక్రమంలో అంబేద్కర్ సంఘం సీనియర్ నాయకులు మస్క్ విజయ్ కుమార్ , ఎస్ రాజేష్ , ఎంజి సంజీవ , మహేందర్ , ఎం ప్రభు , నరేష్ , అనిల్ , సదానంద్ , కిరణ్ , రోహిత్తదరులు పాల్గొన్నారు.

## డాక్టర్.. బాబు జగ్జీవన్ రావు 116 వ జయంతి వేడుకలు



బాలాపూర్ మేజర్ న్యూస్( ఏప్రిల్ 05): స్వతంత్ర సమరయోధుడు సంఘసంస్కర్త భారతవనికి విశేష సేవలందించిన మాజీ ఉప ప్రధాని డాక్టర్ బాబు జగ్జీవన్ రావు 116వ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. మీర్పేట్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని గాయత్రి నగర్ లో 19వ డివిజన్ బైగాళ్ల బాలమణి తనయుడు ఓం ప్రకాష్ ఆధ్వర్యంలో డాక్టర్ బాబు జగ్జీవన్ రావు 116వ జయంతి వేడుకల కార్యక్రమానికి ముఖ్య అతిథులు కార్పొరేషన్ కాంగ్రెస్ పార్టీ ఫ్లోర్ లీడర్ చల్లా కవిత బాల్ రెడ్డి సిద్దాల మౌనిక శ్రీశైలం, పాల్గొని మహనీయుల విగ్రహానికి పూలమాలేసి నివాళులర్పించారు.అనంతరం వారు మాట్లాడుతూ... డాక్టర్ బాబు జగ్జీవన్ రావు మహనీయులు స్వాతంత్ర సమరయోధుడు సంఘసంస్కర్త భారతవనికి విశేష సేవలందించి మహానుభావుడనీ కొనియాడారు.ఈ కార్యక్రమంలో మీర్పేట్ ప్రెసిడెంట్ సురేందర్ రెడ్డి, జిల్లా వైస్ ప్రెసిడెంట్ కృష్ణ విజయ్ రెడ్డి శేఖర్ రెడ్డి సైదులు సంతోష్ సుభాష్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



కందుకూరు మండల బీఆర్ఎస్ పార్టీ యూత్ ప్రెసిడెంట్ కొలను విజ్ఞేశ్వర్‌రెడ్డి సీఎం రేవంత్‌రెడ్డి సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. మేజర్‌న్యూస్, కందుకూరు

# దివ్యాంగులకు వీల్‌చైర్లు పంపిణీ

జవహర్ నగర్, మేజర్ న్యూస్ః జవహర్ నగర్ మున్సిపల్ కార్పోరేషన్‌లోని వికలాంగుల కాలనిలో శుక్రవారం సేవా భారతి ఆర్గనైజేషన్ ట్రస్టు సభ్యులు చెరిపల్లి గౌతం సహకారంతో తెలంగాణ వికలాంగుల హక్కుల సాధన సమితి మేడ్చల్ జిల్లా అధ్యక్షులు మెరుగు శివకృష్ణ ఆధ్వర్యంలో దివ్యాంగులకు వీల్ చైర్లు పంపిణీ చేశారు. నిరుపేద దివ్యాంగులకు అన్ని విధాల అండగా ఉంటూ ఆదుకుంటున్న ట్రస్టు సేవలను ఈసందర్భంగా అధ్యక్షులు మెరుగు శివకృష్ణ కొనియాడారు. ఈకార్యక్రమంలో రాష్ట్ర అధ్యక్షులు గుత్తికొండ కిరణ్, దివ్యాంగులు తదితరులు పాల్గొన్నారు.

## దేవాలయ శంకుస్థాపనలో ఏనుగు జంగారెడ్డి



కందుకూరు, మేజర్‌న్యూస్ ( ఏప్రిల్ 05): మండల పరిధిలోని అగర్‌మియాగూడ గ్రామంలో శ్రీశ్రీ ప్రసన్నాంజనేయ స్వామి, భ్రమరాంజ సమేత మల్లిఖార్జున స్వామి దేవాలయ శంకుస్థాన కార్యక్రమంలో జడ్పీ మాజీ ఫ్లోర్ లీడర్ ఏనుగు జంగారెడ్డి నాయకులు పాల్గొన్నారు.ఆయనకు కాంగ్రెస్ పార్టీ యువనాయకుడు ఈర్లపల్లి శ్రీకాంత్‌రెడ్డి శాలువాతో సన్మానించారు. కార్యక్రమంలో మాజీ సర్పంచ్ ఏనుగు శ్రావణి, ప్రశాంతిపాండురంగారెడ్డి, కొండల్‌రెడ్డి, బాలమణి, దిలీప్, జి.కిరణ్ కుమార్‌రెడ్డి, అనిల్‌రెడ్డి శ్రీనాథ్, నరేందర్‌రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

## అంటరానివారి శ్రేయస్సు కోసం తన జీవితాన్ని అంకితం చేసిన బాబూ జగ్జీవన్ రామ్ : నర్సారెడ్డి భూపతిరెడ్డి

దుండిగల్ మేజర్ న్యూస్ : బాబుజీగా ప్రఖ్యాతిగాంచిన జగ్జీవన్ రామ్ అంటరానివారి శ్రేయస్సు కోసం తన జీవితాన్ని అంకితం చేశారని నర్సారెడ్డి భూపతిరెడ్డి పేర్కొన్నారు. శుక్రవారం బాబూ జగ్జీవన్ రామ్ జయంతి సందర్భంగా తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నివాసంలో రాష్ట్ర వ్యవహారాల ఇంచార్జ్ దీపా దాస్ మున్షి, ఐటి శాఖ మంత్రి దుద్దిల్ల శ్రీధర్ బాబు, ఎమ్మెల్సీ మహేందర్ రెడ్డి, ఎంఎల్‌సి మహేశ్ కుమార్ గౌడ్, ప్లానింగ్ కమిషన్ ఛైర్మన్ సిరిసిల్ల రాజయ్య, నాగర్ కర్నూల్ పార్లమెంట్ అభ్యర్థి, టీపీసీసీ ఉపాధ్యక్షులు మల్లు రవి, కుత్బుల్లాపూర్ నియోజకవర్గ ఇంచార్జ్ కోలన్ హనుమంత్ రెడ్డిలతో టీపీసీసీ ప్రధాన కార్యదర్శి కుత్బుల్లాపూర్ నియోజకవర్గ కాంగ్రెస్ నాయకులు నర్సారెడ్డి భూపతిరెడ్డి కలిసి బాబూ జగ్జీవన్ రామ్ కు ఘన నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఒక సామాన్య రైతు కుటుంబంలో జన్మించి, బ్రిటీష్ పాలనకు వ్యతిరేకంగా జరిగిన పోరాటాల్లో జగ్జీవన్ రామ్ ఉత్సాహంగా పాల్గొని,సామాజిక సమానత్వంపై అందరినీ చైతన్య పరిచేందుకు 1934లో ఆలిండియా డిప్రెస్డ్ క్లాసెస్ లీగ్, అఖిల్ భారతీయ రవిదాస్ మహాసభలకు వునాది వేశారన్నారు. నేటి యువత ఆయనను ఆదర్శంగా తీసుకొని ఆయన ఆశయ సాధనకు కృాఎషి చేయాలన్నారు.

## సర్వమత శాంతికి ఆదర్శం ఇఫ్తార్ విందు : కె.యం.ప్రతాప్

జీడిమెట్ల మేజర్ న్యూస్ : ఇఫ్తార్ విందులు హిందూ ముస్లింల మధ్య మతసామరస్యాన్ని పెంచుతాయని పవిత్ర రంజాన్ మాసంలో ఉపవాస దీక్షకులకు అన్నదానం చేయడం వుణ్యకార్యమని కె.యం.ప్రతాప్ అన్నారు. శుక్రవారం 127 రంగారెడ్డి నగర్ డివిజన్ పరిధిలోని పంచశీల కాలనీ, పంచశీల కాలనీ సంక్షేమ సంఘం అధ్యక్షులు కాప సుబ్బారెడ్డి ఆధ్వర్యంలో ఇఫ్తార్ పార్టీ నిర్వహించారు ఈ కార్యక్రమానికి రంగారెడ్డి జిల్లా మాజీ డిసిసి అధ్యక్షులు, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు కె.యం.ప్రతాప్ ముఖ్య అతిథిగా విచ్చేసి ముస్లిం సోదరులతో కలిసి ప్రత్యేక ప్రార్థనల్లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ప్రతాప్ మాట్లాడుతూ మతసామరస్యానికి ప్రతీక ఇఫ్తార్ పార్టీ అని అన్నారు, స్నేహ భావాన్ని పెంపొందిస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు మొయిజ్, సీనియర్ నాయకులు కె.రాములు, యం.డి.కాజా మియా, యం.డి. సిరాజుద్దీన్, షేక్ బాబు మియా, యం.డి. రషీద్, నసీర్ బూసి, యం.డి. అర్షద్, సల్మాన్ తదితరులు పాల్గొన్నారు.

## తోటి ఉద్యోగి కుటుంబానికి సహ ఉద్యోగుల ఆర్థిక సాయం



తలకొండపల్లి, మేజర్‌న్యూస్ (ఏప్రిల్ 05) : గొర్రె రమేష్ మండల పరిదిలోని అంతారం గ్రామానికి చెందిన గొర్రె రమేష్ గతంలో వీఆర్ఏగా విధులు నిర్వహిస్తు ప్రస్తుతం మిషన్ భగీరథలో పనిచేస్తు అకస్మాత్తుగా మృతి చెందడం జరిగింది. గతంలో రమేష్‌తో కలిసి తలకొండపల్లి మండలంలో వీఆర్ఏలుగా విధులు నిర్వహించి ప్రస్తుతం వివిధ శాఖల్లో, వివిధ హోదాల్లో, పని చేస్తున్నవారు తమ తోటి ఉద్యోగి అకస్మికంగా మృతి చెందడంతో రమేష్ కుటుంబానికి తామందం అండగా ఉంటామని హామి ఇస్తు తమ వంతు సహకారంగా 11 వేల రూపాయలు ఆర్థిక సాయంగా అందజేయడం జరిగింది.

## నూతన గృహప్రవేశ కార్యక్రమంలో పాల్గొన్న శ్రీనివాస్‌యాదవ్



తలకొండపల్లి, మేజర్‌న్యూస్ (ఏప్రిల్ 05) : హైదరాబాద్ వనస్థలిపురంలో రంగారెడ్డి జిల్లా దిశ బ్యూరో చీఫ్ సురేష్ నూతన గృహప్రవేశం కార్యక్రమం, కూతురు కుమారుడి నూతన పట్టు వస్త్రాలంకరణ కార్యక్రమంలో కల్వకుర్తి నియోజకవర్గం బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకుడు సివిల్ శ్రీనివాస్ యాదవ్ పాల్గొని చిన్నారులను ఆశీర్వదించి దీవించి శుభాకాంక్షలు తెలియజేశారు. అదేవిధంగా తలకొండపల్లి మండలం మెదక్ పల్లి గ్రామానికి చెందిన మార్చే లక్ష్మీదేవి మల్లయ్య నూతన గృహప్రవేశ కార్యక్రమంలో పాల్గొని శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచులు లలిత జోతయ్య, దాసమోని చంద్రయ్య, మాజీ ఉప సర్పంచ్ నరేష్ , దర్వుల శంకర్, విష్ణువర్ధన్ యాదవ్, సత్యనారాయణ గౌడ్, మల్లేష్,, ఈశ్వర్ గౌడ్, మాధవులు, నరసింహ, తదితరులు పాల్గొన్నారు.

## నేడు తుక్కుగూడ తెలంగాణ జనజాతర బహిరంగ సభను విజయవంతం చేయండి : కొత్తకురుమ మంగమ్మ శివకుమార్



తుర్కయంజాలు, మేజర్ న్యూస్ (మార్చి 5): నేడు తుక్కుగూడలో నిర్వహించే తెలంగాణ జనజాతర బహిరంగ సభను విజయవంతం చేయాలని తుర్కయాంజల్ మున్సిపాలిటీ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షురాలు కొత్తకుర్మ మంగమ్మ శివకుమార్ పేర్కొన్నారు.శుక్రవారం తుర్కయంజాలు మున్సిపాలిటీ పరిధి, తొర్రూర్ లోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో కాంగ్రెస్ పార్టీ కౌన్సిలర్లు, స్థానిక నాయకులతో కలిసి సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ తుక్కుగూడలో నిర్వహించే తెలంగాణ జనజాతర బహిరంగ సభను విజయవంతం చేయాలని కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలకు సూచించారు. కాంగ్రెస్ పార్టీ చేపట్టిన అభివృాఎద్ధి, సంక్షేమ పథకాలు ప్రజలకు వివరించి అవగాహన కల్పించాలన్నారు. నియోజవర్గ వ్యాప్తంగా నాయకులు, కార్యకర్తలు విచ్చేసి సభను జయప్రదం చేయాలని కోరారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ ఫ్లోర్ లీడర్ కోషికె ఐల్లయ్య, వుల్లగురం కీర్తన విజయానంద్ రెడ్డి,కంబాలపల్లి ధనరాజ్, మర్రి మహేందర్ రెడ్డి, సామ బీం రెడ్డి, కాకుమాన్ సునీల్, కొంతం వెంకట్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.